నవతెలంగాణ
1
సమగ్ర తెలుగు దినపత్రిక
జయశంకర్
ములుగు - భూపాలపల్లి
గురువారం
శనివారం | ఫిబ్రవరి 24, 2024 | www.navatelangana.com

జాతీయ రహదారిపై ఘోర ప్రమాదం

ఇరువురి మతి, ఒకరికి తీవ్ర గాయాలు

మతుల్లో సీఆర్పీఎఫ్ జవాన్..



నవతెలంగాణ-వాజేడు

ములుగు జిల్లా వాజేడు మండలం పాయబట్ల గ్రామం వద్ద 163జాతీయ రహదారిపై శుక్రవారం ఘోర రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది.ప్రమాదంలో ఇరువురు మతి చెందగా ఒకరికి తీవ్ర గాయాలయ్యాయి. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం. తుపాన్ వాహన డ్రైవర్ అతివేగంగా నడుపుతూ ఐరన్ లోడ్‌తో ఆగి ఉన్న లారీని వెనుక నుండి ఢీ కొట్టడంతో ఇద్దరు వ్యక్తులు అక్కడికక్కడే మతి చెందారు. డ్రైవర్‌కు తీవ్ర గాయాలయ్యాయి. మతి చెందిన వారిలో ఒకరు పేరూరు పోలీస్ స్టేషన్లో సీఆర్పీఎఫ్ కానిస్టేబుల్‌గా పెరుమాల్ చక్రపాణి విధులు నిర్వహిస్తున్నట్టు తెలిపారు. ఇతను సెలవుపై తన స్వగ్రామైన తమిళనాడు రాష్ట్రం పాండిచ్చేరికి వెళ్తుండగా ప్రమాదం చోటుచేసుకుంది. మరోవ్యక్తి చత్తీస్‌గఢ్ రాష్ట్రం మద్దెడు గ్రామానికి చెందిన వ్యక్తిగా పోలీసులు గుర్తించారు. మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం స్థానిక ప్రభుత్వ ఆస్పత్రికి తరలించి కేసు దర్యాప్తు చేస్తున్నట్టు తెలిపారు.



మేడారంలో జోరుగా మేకలు, కోళ్ల విక్రయాలు

నవతెలంగాణ-ములుగు

మేడారం జాతరలో జోరుగా మేకలు, కోళ్ల విక్రయాలు జరుగుతున్నాయి. జాతరలో సమ్మక్క-సారలమ్మలకు సందర్శకులు ఎత్తు బంగారం (బెల్లం)తో పాటు మేకలు, కోళ్లు బలి ఇచ్చి తమ మొక్కులు చెల్లించుకుంటున్నారు. అమ్మవార్ల దర్శనం అనంతరం కోళ్లను ఎదురు ఇచ్చి ఎదురు కోళ్లు చేయడం ఆనవాయితీ. సమ్మక్క-సారలమ్మ గద్దెకు చేరే సమయంలో సైతం ఉగ్రరూపంలో ఉన్న అమ్మవార్లను శాంతపరిచేందుకు కోళ్లను ఎదురు ఇచ్చి బలిస్తూ ఉంటారు. ఈ క్రమంలో మేడారం జాతర పరిసరాల లో మేకలు, కోళ్ల విక్రయాలు పెద్ద ఎత్తున జరుగుతున్నాయని వ్యాపారులు చెపుతున్నారు.



మల్లూరులో జడ్జి అపర్ణదేవి పూజలు

నవతెలంగాణ-మంగపేట

మండలంలోనిమల్లూరు హేమాచల లక్ష్మీ నరసింహస్వామి దేవస్థానంలో శుక్రవారం వరంగల్ జిల్లా జడ్జి అపర్ణదేవి ప్రత్యేక పూజలు చేశారు. ఆలయానికి విచ్చేసిన జడ్జి దంపతులకు ఆలయ అర్చకులు స్వాగతం పలికి గర్భాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ విశేషాలు, స్థల పురాణాన్ని వివరించి స్వామి వారి తీర్థ ప్రసాదాలను, శేష వస్త్రాలను అందజేశారు.



ఇండ్లకు తిరుగుముఖం పట్టిన సందర్శకులు

నవతెలంగాణ-ఏటూరునాగారం

మూడ్రోజులుగా మేడారం జాతర పరిసర ప్రాంతాల్లో గుడారాలు వేసుకొని సమ్మక్క-సారలమ్మ దర్శనం చేసుకున్న సందర్శకులు శుక్రవారం మళ్లె,మూట సర్దుకుని ఇళ్లకు తిరుగుముఖం పట్టారు. పార్కింగ్ స్థలాల్లో వాహనాలు కూడా ఖాళీ అవుతున్నాయి. ఎక్కువ సంఖ్యలో బస్టాండుకు ప్రయాణికులు చేరుకోవడంతో బస్టాండ్ ప్రాంగణమంతా కిక్కిరిసిపోయింది. ప్రయాణికులు ఒక్కసారిగా ఆర్టీసీ ప్రాంగణానికి చేరుకోవడంతో అధికారులు కూడా వారికి బస్సు సౌకర్యం కల్పించడానికి విఫలమైనట్లు తెలిసింది.

పంటలు ఎండిపోతే అధికారులే బాధ్యత

సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి తుమ్మల వెంకటరెడ్డి

నవతెలంగాణ-గోవిందరావుపేట



మేడారం జాతరకు లక్నవరం నీళ్ల ఇవ్వడంలో అధికారులు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారని, లక్నవరం చెరువు కింద వేసిన పంటలు నీరు అందక ఎండిపోతే నీటిపారుదల శాఖ అధికారులే బాధ్యత వహించాలని సీపీఐ(ఎం) ములుగు జిల్లా కార్యదర్శి తుమ్మల వెంకటరెడ్డి అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో ఆయన విలేక ౼రులతో మాట్లాడారు. లక్నవరం చెరువులోని నిలువ ఉన్న నీరు రొటేషన్ పద్ధతిలో కోటకాల్వకు 2000ఎకరాలకు సాగునీరు ఇచ్చి జాతరకు మిగిలిన నీరు ఇస్తామని అధికారులు ప్రకటించారని, కానీ ఐబీ అధికారుల నిర్లక్ష్యం వలన చెరువు కింద మరో రెండు వేల ఎకరాలు అక్రమ సాగు అయిందన్నారు. దీనికి తోడు అధికారుల అనాలోచిత నిర్ణయం వల్ల జాతరకు మూడ్రోజుల ముందే నీళ్ల వదిలి రంగాపూర్ ప్రాజెక్టులో నిలువ చేస్తామని చెప్పి తిరిగి 20వ తేదీన పెట్టారు. మళ్లీ 21న సాయంత్రం నీరు వదిలి 23వరకు కూడా నీటి సరాఫరాను నిలిపేయకపోవడంలో అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. అప్పటికే రైతులు అధికారులకు నీటి విడుదల విషయం గత జాతర సమయంలో పడిన ఇబ్బందులకు చెప్పిప్పటికీ పట్టించుకోకుండా ఇష్టారాజ్యంగా వహిస్తున్నారని, పంటలు ఎండిపోతే మాత్రం అధికారులే బాధ్యత వహించాలని హెచ్చరించారు. మేడారం జాతర ముగిసిందని, ఇప్పటికైనా జంపన్న వాగుకు నీటిని నిలిపేసి అక్రమ సాగును అరికట్టి రైతులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.

సర్టిఫికేట్లు అందుకున్న ఆర్టీఐ రాష్ట్ర ప్రతినిధులు

నవతెలంగాణ-మల్హర్‌రావు

రెండు రోజుల పాటు హైద ౼రాబాద్ లోని మర్రి చెన్నారెడ్డి హ్యూ మన్ రిసోర్స్ డెవలప్మెంట్ సెంటర్లో జరిగిన ఆర్టిఐ ఉద్యమకారుల వర్క్ షాప్ విజయవంతంగా ముగిసింది. కోర్స్ డైరెక్టర్ వివిధ సక్సెస్ స్టోరీలు వివరించారు. ఆర్టీఐ చట్టాన్ని అందరూ పూర్తి స్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని కోరారు.నేర్చుకున్న అంశాలను పరిగ ౼ణనలోకి తీసుకుని ఆయా గ్రామాల్లో ప్రజలకు అవగాహన కల్పించాలని కోరారు.శ్రీనివాస్ మాధవ్‌రావు, సౌమ్యరాణి, రామచంద్రన్ లు శిక్షణ కార్యక్రమానికి హాజరైన ప్రతీ ఒక్కరికీ గ్రూపు ఫోటో, సర్టిఫికేట్ అందచేశారు. చివరగా అందరూ సహా చట్టం మీద ఫీడ్ బ్యాక్ ఇచ్చారు. కార్యక్రమానికి భూపాలపల్లి, మంథని నియోజకవర్గాల నుంచి హాజరైన ఆర్.టి. ఐ ఉద్యమ కారులు చింతల కుమార్,యాదవ్, చొప్పరి రాజయ్య, ముత్తోజు వేణాచారి ఉన్నారు.

మేడారం అభివృద్ధికి సీఎం రేవంత్‌రెడ్డి ప్రోత్సాహం

రూ.110కోట్లు కేటాయించి సౌకర్యాల కల్పన

మంత్రులు సీతక్క, కొండా సురేఖ

జాతర విజయవంతానికి కృషి చేసిన కలెక్టర్, ఎస్పీ, జిల్లా యంత్రాంగానికి సీతక్క అభినందన



నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి

దక్షిణ తెలంగాణ కుంభమేళా మేడారం సమ్మక్క-సారలమ్మ మహా జాతరకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి రూ110 కోట్ల నిధులు కేటాయించి అభివద్ధి కోసం ఎప్పటికప్పుడు మమ్మల్ని ప్రోత్సహించారని రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణాభివద్ధి, స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ (సీతక్క) అన్నారు. జాతర ఏర్పాట్లపై నిరంతరం కషి చేసిన జిల్లా కలెక్టర్, ఎస్పీ గార్ల సహకారంతో ఇతర జిల్లా యంత్రాంగం మొత్తాన్ని అభినందించారు. ఎక్కడా ఎలాంటి లోటుపాట్లు లేకుండా అధికారులందరూ ఎప్పటికప్పుడు అప్రమత్తమై జాతర నిర్వహణను విజయవంతం చేశారన్నారు. ఇందిరమ్మ రాజ్యంలో సీఎం రేవంత్‌రెడ్డి నేతత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎల్లకాలం ప్రజలకు అందుబాటులో ఉండి పని చేస్తామని ఆమె పేర్కొన్నారు. సమ్మక్క సారలమ్మల దీవెనలు ప్రజలందరికి మంచి ఆరోగ్యం, వారి కుటుంబానికి సంక్షేమం ఇవ్వాలని కోరుతున్నట్లు ఆమె తెలిపారు. అనంతరం అటవీ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ తెలంగాణలోనే అతిపెద్ద జాతర మేడారం అని అమ్మవార్లపై విశ్వాసంతో జాతరకు భక్తులు ఇంకా పెరుగుతున్నారని, భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా

అన్ని జాగ్రత్తలు తీసుకుంటున్నట్లు తెలిపారు. వీఐపీ దర్శనాలకు అన్ని చర్యలు తీసుకుంటూ మంత్రి సీతక్క ఎంతో కషి చేశారని అన్నారు. ఈ జాతర నిర్వహణ మొత్తం ఐటీడీఏ పరిధిలో జరుగుతుందని తెలిపారు. జాతర నిర్వహణకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వెంటనే రూ.110 కోట్లు విడుదల చేసి కావాల్సిన అన్ని సహాయ సహకారాలు అందించినట్లు తెలిపారు.ఈ సమావేశంలో మంత్రులు మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, శ్రీధర్‌బాబు, పాలకుర్తి ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి, జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) శ్రీజ, దేవాదాయ ధర్మాదాయ శాఖ కమిషనర్ సునీల్‌కుమార్, ఐటీడీఏ పీవో అంకిత్ కుమార్, అధికారులు పాల్గొన్నారు.

వనదేవతలకు శ్రీధర్‌బాబు మొక్కులు

నవతెలంగాణ-మహదేవపూర్

మేడారం వనదేవతలకు మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు మొక్కులు చెల్లించుకున్నారు. శుక్రవారం ఆయన మేడారం సమ్మక్క-సారలమ్మలను దర్శించుకొని బంగారం సమర్పించారు.

ఎమ్మెల్యే లాస్య నందిత మృతికి నివాళి

నవతెలంగాణ-మహదేవ్‌పూర్

కంటోన్మెంట్ ఎమ్మెల్యే జి లాస్య నందిత మృతి పట్ల రాష్ట్ర రాష్ట్ర బీఎస్పీ నాయకులు చల్లా నారా యణరెడ్డి ఎమ్మెల్యే మృతదేహానికి పూలమాల వేసి నివాళ్లు అర్పించారు. శుక్రవారం ఉదయం ప్రమాదవ శాత్తు రోడ్డు ప్రమాదంలో లాస్య నందిత అక్కడికక్కడే మతి చెందింది. ఆమె కుటుంబ సభ్యులకు ఆయన ప్రగాఢ సానుభూతి తెలిపారు.





మేడారం జాతరలో పేరుకుపోయిన పారిశుధ్యం

పారిశుధ్య కార్మికుల శ్రమ దోపిడీ చేస్తున్న కాంట్రాక్టర్లు

నవతెలంగాణ-మేడారం/వాజేడు

మేడారం జాతరలో పారిశుధ్యం ఎక్కడికక్కడ పేరుకుపోవడంతో తీవ్రంగా దుర్వాసన దుర్గంధంతో మేడారం కంపు కొడుతోంది.దీంతో భక్తులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. జాతరలో వ్యాపారాలు కోళ్ళు, మేకలు కోసిన వ్యర్థాలు, చెత్త చెదారం రోడ్ల పక్కన పడేయడంతో రోడ్ల వెంట నడిచే భక్తులకు వ్యర్థాల దుర్గంధంతో ముక్కులు మూసుకునే పరిస్థితి నెలకొంది. పారిశుధ్య సిబ్బంది వ్యర్థాలను తొలగించుకోవడంతో జాతరలో దుర్గంధం వెదజల్లుతుంది. జాతరలో పారిశుద్ధ్య నిర్వహణకు 5000మందిని నియమించినప్పటికీ పర్యవేక్షిస్తూ పని చేయించుకోవాల్సిన అధికారులు అంటే ముట్టనట్లుగా వ్యవహరిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి జాతరలో పేరుకుపోయిన వ్యర్థాలను తొలగించేందుకు చర్యలు చేపట్టాలని కోరుతున్నారు.

పారిశుధ్య కార్మికుల బాధలు వర్ణనాతీతం

జాతరలో పారిశుద్ధ్య పనులు నిరంతరం చేపట్టేందుకు అధికారులు, పారిశుధ్య పనులు కాంట్రాక్టు పద్ధతిలో లీజుకి ఇవ్వడంతో బయట రాష్ట్రల నుండి పారిశుధ్య కార్మికులను తీసుకువచ్చి పారిశుధ్య పనులు చేపట్టుతున్నారు. కాంట్రాక్టర్లు కార్మికులకు షిఫ్టుల వారిగా పని చేయిస్తూ షిఫ్ట్‌కి 250 రూపాయలు మాత్రమే చెలిస్తూ, వారికి పని కల్పించకుండా వారిని దోపిడీ చేస్తున్నారని పారిశుధ్య కార్మికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. జాతరలో పనికి వచ్చి తొమ్మిది రోజులు అవుతున్నా తమకు కేవలం మూడు రోజులు మాత్రమే పని కల్పించి అందులో కూడా ఒక షిఫ్ట్ మాత్రమే పనికి అవకాశం ఇచ్చారని పలువురు కార్మికులు ఆరోపిస్తున్నారు. ఇతర రాష్ట్రాల నుండి ఇక్కడికి పని కోసం వస్తే కాంట్రాక్టర్లు పని కల్పించక మా పొట్టలు కొడుతూ మమ్మల్ని శ్రమ దోపిడీకి గురి చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తమకు పని కల్పించాలని, మేడారం జాతర నిర్వాహకులను, అధికారులను పారిశుధ్య కార్మికులు కోరుతున్నారు.

దుండగులను కఠినంగా శిక్షించాలి

నవతెలంగాణ-మహదేవ్‌పూర్

మంచిర్యాల జిల్లా కోటపల్లి మండలం బోరంపల్లి గ్రామంలో బుధవారం రాత్రి మహాత్మా జ్యోతిబాపూలే సావిత్రిబాయి పూలే విగ్రహాలను ధ్వంసం చేసిన సంఘటనను తీవ్రంగా ఖండిస్తున్నట్టు జాతీయ బీసీ సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శిపంతకనీ శ్రీనివాస్ ఒక ప్రకటన పేర్కొన్నారు. బుధవారం రాత్రి బోరంపల్లి గ్రామంలో ఉడత బాబు అనే వ్యక్తి జ్యోతిబాపూలే సావిత్రిబాయి పూలే మహనీయుల విగ్రహాలను గొడ్డలితో ధ్వంసం చేస్తుండగా గ్రామస్తులు గుర్తించి ధ్వంసం చేస్తున్న ఉడుతబాబు అనే వ్యక్తిని పట్టుకొని చితకబాది పోలీసులకు అప్పగించిన చిన బోరంపల్లి గ్రామస్తులను అభినందిస్తున్నట్టు తెలిపారు.

నూతన ఎస్సైకి సన్మానం

నవతెలంగాణ-మహదేవపూర్

మండలంలోని కాళేశ్వరం పోలీస్ స్టేషన్ నూతన ఎస్సైగా బాధ్యతలు స్వీకరించిన భవానీ సేన్‌ను శుక్రవారం కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు అన్నారం ఎంపీటీసీ మంచినీళ్ల దుర్గయ్య ఆధ్వర్యంలో నాయకులు సన్మా నించారు. ఈ సందర్భంగా మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి సన్మా నించారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ కళాకారుడు బల్లి సురేందర్, తదితరులు పాల్గొన్నారు.



కాళేశ్వరం ఆయలంలో పుట్ట మధు, కొప్పుల ప్రత్యేక పూజలు

నవతెలంగాణ-మహాదేవ్‌పూర్

మండలంలోని కాళేశ్వర ముక్తేశ్వరస్వామి ఆలయంలో శుక్రవారం మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్, మంథని బీఆర్ఎస్ ఇన్ చార్జి, పెద్దపెల్లి జెడ్పీ చైర్మన్ పుట్ట మధు ప్రత్యేక పూజలు నిర్వ హించారు. వారి వెంటకాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు లింగంపల్లి శ్రీనివాసరావు, కాలేశ్వరం దేవస్థానం చైర్మన్ టీఆర్ఎస్ నాయకులు మోహన్‌రెడ్డి, ఆనకారి ప్రకాష్, మండల యూత్ అధ్యక్షులు అలీమ్‌ఖాన్, శ్రీపతి బాబు, మార్కెట్ కమిటీ చైర్మన్ మమత, కాలేశ్వరం దేవస్థాన డైరెక్టర్లు, టీఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు ఉన్నారు.

అంగట్లో వస్తువుగా వీఐపీ, వీవీఐపీ పాసులు

ఒక్కో పాస్‌ను రూ.2000 అమ్ముకున్న వైనం

మేడారం పూజారులకు అవమానం

నవతెలంగాణ-ఏటూరు నాగారం ఐటీడీఏ

మేడారం సమ్మక్క-సారలమ్మ దర్శనం కోసం వీఐపీ, వీవీఐపీ పాసులు ప్రతి సంవత్సరం మేడారం జాతరకు ప్రముఖుల కోసం జిల్లా కలెక్టరేట్ నుండి జారీ చేస్తుంటారు. కానీ ఈ సంవత్సరం జాతరకు ఆ పాసుల విలువ అంగట్లో వస్తువుగా మారింది. ఒక్కొక్క పాస్‌ను సంబంధిత వ్యక్తులు రూ.2000 చొప్పున అమ్ముకుంటున్నట్లు దర్శనం కోసం నిలబడ్డ భక్తులు ఆరోపిస్తున్నారు. అయితే ఈసారి జాతరకు ఎక్కువ మొత్తంలో పాసులను జారీ చేయడం వల్లనే ఇలాంటి పరిస్థితి ఏర్పడిందని కొంతమంది అధికారులు తెలిపారు. దర్శనం కోసం వచ్చిన వ్యక్తి దగ్గర నుండి తీసుకున్న పాసును వెంటనే చింపివేయాలి, కానీ అలా కాకుండా దాన్ని తిరిగి వారి అనుచరులతో జాతర ప్రాంగణంలో అమ్ముకోవడం కనిపించింది. అయితే మేడారం ప్రధాన పూజారులకు కూడా వీఐపీ వీవీఐపీ పాసులను జారీ చేశారు. కానీ వారికి అవమానం తప్పడం లేదు.

రెండు రోజుల నుండి భక్తులు అధిక సంఖ్యలో పోటెత్తడంతో ఈ పాసులకు గిరాకీ పెరిగింది. అయితే పూజారులు కూడా సాధారణ భక్తులు లాగానే క్యూలైన్లో రావడం జరిగింది. ఈసారి 23 మంది డీపీఓలను, 33మంది డీఎల్పిఓలను కొంతమంది ఐపీఎస్ పోలీస్ అధికారులను ప్రభుత్వం ఏర్పాటు చేయడంతో ఈ పరిస్థితి వచ్చినట్లు తెలిసింది. అయితే పోలీస్ అధికారులు సాధారణ భక్తుల పట్ల వీఐపీ భక్తుల పట్ల అనుచితంగా ప్రవర్తించినట్లు భక్తులు ఆరోపిస్తున్నారు.

జిల్లా కలెక్టరేట్ నుండి ఉన్నతాధికారులకు వీఐపీ పాసుల బాధ్యత అప్పగించాల్సి ఉంది. కానీ తక్కువ స్థాయి జూనియర్ అసిస్టెంట్లకు బాధ్యత అప్పగించడంతో ఈ పాసుల విలువ దారి తప్పినట్లయింది.అయితే రానున్న జాతరలో తిరుమల తిరుపతి దేవస్థానం లాగా ఆన్‌లైన్ లో వీఐపీ వీవీ ఐపీ పాసులను జారీ చేస్తే ఇలాంటి తప్పిదాలు జరగకుండా ఉంటాయని భక్తులు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం, మంత్రులు విషయాన్ని పునరాలోచించి రానున్న జాతరలో భక్తులకు ఈ లాంటి అసౌకర్యాలు కలగకుండా ఏర్పాట్లు కల్పించాలని భక్తులు ఆరోపిస్తున్నారు.



మినీ మేడారానికి పోటెత్తిన జనం

నవతెలంగాణ-మొగుళ్లపల్లి

మండలంలోని మొగుళ్లపల్లి ములకలపల్లి రెండు గ్రామాల మధ్య జరిగే మినీ మేడారం జాతరలో కొలువుదీరిన వన దేవతలకు శుక్రవారం మొక్కులు చెల్లించుకోవడానికి జనం పోటెత్తారు. ఉదయం నుండి రాత్రి వరకు సమ్మక్క సారక్కను దర్శించుకోవడానికి భక్తులు ఎడ్ల బండ్లపై, ట్రాక్టర్, ఆటోలో, కార్లలో, ఆర్టీసీ బస్సులో వచ్చి మొక్కులు చెల్లించుకున్నారు. మధ్యాహ్నం వరకు ఒకేసారి భక్తులు భారీగా తరలి రావడంతో పెద్ద బ్రిడ్జి వద్ద ఒక గంట ట్రాఫిక్ స్తంభించింది. ఎస్సై మాధవ్ గౌడ్ తన సిబ్బందితో కలిసి సంఘటన స్థలానికి చేరుకుని ట్రాఫిక్ క్లియర్ చేసి, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా భక్తులకు ఇబ్బందులు కలగకుండా జాగ్రత్త చర్యలు చేపట్టారు. జాతరలో కమిటీ అధ్యక్షుని ఆధ్వర్యంలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూశారు.

బాధిత కుటుంబానికి పరామర్శ

నవతెలంగాణ-మహదేవ్‌పూర్

మండలంలోని బ్రాహ్మణపల్లి గ్రామంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు తడకల రమేష్ తల్లి లక్ష్మి ఇటీవల మృతి చెందింది. ఈ విషయం తెలుసుకున్న మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్, పెద్దపల్లి జెడ్పీ చైర్మన్ పుట్ట మధు బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. వారి వెంట పార్టీ మండల అధ్యక్షుడు, కాలేశ్వరం దేవస్థానం చైర్మన్ లింగంపల్లి శ్రీనివాసరావు, శ్రీపతి బాబు, టీఆర్ఎస్ నాయకులుపెండ్యాల మనోహర్, ప్రకాష్, అలీమ్‌ఖాన్, మోహన్‌రెడ్డి, ఓడేటి సప్న, గీతాబాయ్, టీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.అనంతరం కాలేశ్వరం గ్రామంలో చల్లా విష్ణు కుటుంబ సభ్యులను పరామర్శించారు.



నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
వరంగల్
శనివారం | ఫిబ్రవరి 24, 2024 | www.navatelangana.com

వనదేవతలను దర్శించుకున్న బోయినపల్లి



నవతెలంగాణ-ఎల్కతుర్తి

మండలంలోని దామెర గ్రామంలో సమ్మక్క-సారలమ్మ వనదేవతల మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్‌కుమార్ దర్శించుకున్నారు. తెలంగాణ ప్రజలందరూ సుభిక్షంగా సంతోషంగా ఉండాలనివేడుకున్నారు. ముందుగా వినోద్‌కుమార్‌ను దామెర బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు సాతూరి చంద్రమౌళి, నాయకులు శాలువాతో సత్కరించి ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో హన్మకొండ జెడ్పీచైర్మన్ డాక్టర్ మారపెల్లి సుధీర్‌కుమార్, ఎంపీపీ మేకల స్వప్న, సింగిల్‌విండో చైర్మన్ శ్రీపతి రవీందర్‌గౌడ్, వైస్ ఎంపీపీ తంగెడ నగేష్, రైల్వే బోర్డు సభ్యులు ఎల్తూరి స్వామి, రైతుబంధు సమితి మండల అధ్యక్షులు పోరెడ్డి రవీందర్‌రెడ్డి, ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షులు కడారి రాజు, సింగిల్ విండో వైస్ చైర్మన్ మునిగడప శేషగిరి, మాజీ ఎంపీపీ తంగెడ శాలిని, మహేందర్, రాష్ట్ర నాయకులు గొల్లె మహేందర్, బీఆర్ఎస్వీ నియోజకవర్గ ఉపాధ్యక్షులు గోడిశాల వినయ్‌గౌడ్, మండల యూత్ అధ్యక్షులు కొమ్మిడి మహిపాల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మృతుల కుటుంబాలకు ఎమ్మెల్యే పరామర్శ



నవతెలంగాణ-పర్వతగిరి

మండల కేంద్రానికి చెందిన బూత్ కన్వీనర్ జలగం వెంకటేశ్వర్లు భార్య జలగం అనిత, కాంగ్రెస్ కార్యకర్త వొద్దునేని సుభద్ర, మండలం లోని సీకే తండాలో ఇటీవల గుండెపోటు తో మరణించిన వాంకుడోత్ భల్లు నాయక్ కుటుంబ సభ్యులను వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్.నాగరాజు శుక్రవారం పరా మర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆయన వెంట కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు పిన్నింటి అనిల్‌రావు, మండల అధ్యక్షుడు జాటోత్ శ్రీనివాస్ నాయక్, నాయకులు రతన్ రావు,కాంగ్రెస్ పార్టీ మండల మహిళా అధ్య క్షురాలు మాసాని సువర్ణ, తొర్రి పద్మ యాదవ్, పర్వతగిరి మండల, గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

మృతుడి కుటుంబానికి బీఆర్ఎస్ నాయకుల పరామర్శ

మండలంలోని చింత నెక్కొండ మాజీ ఉపసర్పంచ్, టిఆర్ఎస్ నాయకులు జీడి మల్లయ్య ఇటీవల అనారోగ్యంతో మరణించగా వారి కుటుంబ సభ్యులను శుక్రవారం మాజీ జెడ్పిటిసిలు మేడిశెట్టి రాములు,పంతులు నాయక్, జెడ్పీ కో-ఆప్షన్‌సభ్యుడు మహ్మద్ సర్వర్, మాజీ సర్పంచ్ గటిక సుష్మామహేష్, గ్రామ పార్టీ అధ్యక్షులు తాశంశెట్టి రఘు, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు జీడిగట్టయ్య తదితరులు మల్లయ్య కుమారులు సుభాచంద్ర బోస్, ప్రసాద్‌లను పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతి తెలిపారు.

ఆర్డిఎఫ్‌లో కంప్యూటర్ శిక్షణ తరగతులు

నవతెలంగాణ-పర్వతగిరి

మండలంలోని కల్లెడ ఆర్‌డిఎఫ్ వనితా అచ్చుతా పాయ్ విద్యాలయ జూనియర్ కళాశాలలో మార్చి 1 నుండి ఏప్రిల్ 15 వరకు (45 రోజులు) మహిళలకు కంప్యూటర్, టాలీవేసవి శిక్షణ తరగతులను ప్రారంభి స్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ జనార్దన్ తెలిపారు. ఆసక్తి గల మహిళ గృహి ణులు, విద్యార్థినీలు సెల్ 9490379775 ,9494921759 నెంబర్లకు సంప్రదించి రిజిస్టర్ చేసుకోవాలని కోరారు. అలాగే ఎంసెట్, నీట్‌లకు షార్ట్ టర్మ్ కోచింగ్ ఇస్తున్నట్లు చెప్పారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ప్రిన్సిపాల్ కోరారు.

చీటింగ్ కేసులో నాలుగేళ్ల జైలు శిక్ష

నవతెలంగాణ-శాయంపేట

అరటి మొక్కలు తీసుకొని రైతులకు ఇవ్వకుండా మోసం చేసిన ఘటనలో నల్లెల్ల రమేష్‌కు పరకాల మెజిస్ట్రేట్ లింగం శాలిని నాలుగేళ్ల సాధారణ జైలుశిక్ష, రూ.4వేల జరిమానా విధించినట్లు ఎస్సై దేవేందర్ తెలిపారు. ఎస్సై కథనం ప్రకారం మండలంలోని కొత్తగట్టు సింగారం గ్రామానికి చెందిన ఆలేటి సతీష్ కిసాన్ ఆగ్రో బయోటెక్ నుండి 800 అరటి మొక్కలను శాయంపేటకు చెందిన ఉప్పునూతల రామ్మూర్తి, కోల మల్లయ్యకు ఇవ్వడానికి తీసుకురాగా అదే క్రమంలో శాయంపేటకు చెందిన నల్లెల్ల రమేష్ కోల మల్లయ్య ఇంటికి చెట్ల బండి వెళ్లదని, మా ఇంటి వద్ద పెట్టుకొని ఇస్తానని 800మొక్కలను తీసుకుని మోసంచేయడంతో సతీష్ 2017లో పోలీసులకు ఫిర్యాదు చేశాడు. విచారణ చేపట్టి చీటింగ్ కేసు నమోదు చేసి చార్జిషీట్ ఫైల్‌ను పరకాల సబ్‌జూనియర్ కోర్టుకు పంపించినట్లు తెలిపారు. దీంతో మెజిస్ట్రేట్ లింగంశాలిని సాక్షులను విచారించి సదరు రమేష్‌కు నాలుగేళ్ల సాధారణ జైలుశిక్ష, రూ.4 వేల జరిమానా విధించినట్లు తెలిపారు. సాక్షులను విచారించడంలో ఏపీపీ రుధిర క్రు, సాక్షులను సక్రమంగా కోర్టులో ప్రవేశపెట్టి నిందితులకు శిక్షపడేలా కోర్టువిధులు సక్రమంగా నిర్వర్తించిన కానిస్టేబుల్ జె.శ్రీనివాస్‌ప్రసాద్, ఏసీపీ కిషోర్ కుమార్, శాయంపేట సర్కిల్ సీఐ రంజిత్‌రావు, ఎస్సై దేవేందర్‌లను ఆమె అభినందించారు.

శుద్ధి చేసిన విత్తనాలతో తెగుళ్ల నివారణ



నవతెలంగాణ-నడికూడ

శుద్ధి చేసిన విత్తనాలతో పురుగు, తెగుళ్ల నివారణ సాధ్యమవుతుం దని ఎస్సార్ యూనివర్సిటీ స్కూల్ ఆఫ్ అగ్రికల్చర్ విద్యార్థినులు రైతులకు సూ చించారు. శుక్రవారం మండల కేంద్రంలో రైతులకు విత్తనాలపై అవగా హన కల్పించారు. పెట్టుబడులు తగ్గి అధిక దిగుబడులు రావడం ఎంత ముఖ్యమో రైతులకు విత్తనాల ఎంపిక కూడా అంతే ముఖ్యమని సూచిం చారు. విత్తనశుద్ధి వల్ల నేల ద్వారా వచ్చే పురుగులు, తెగుళ్ల నుండి పంటను కాపాడుకోవచ్చని, ప్రస్తుత వాతావరణ పరిస్థితుల్లో అన్ని రకాల పంటలకు చీడపీడలు సమస్య అధికమవుతుండటంతో తెగుళ్లను, పురుగులను నియం త్రించడానికి ఎక్కువ ఖర్చు చేయాల్సి వస్తోందన్నారు. రైతులు నాణ్యమైన విత్తనాలను సేకరించినప్పటికీ, విత్తడానికి ముందే విత్తనశుద్ధి చేయడం ద్వారా విత్తనం, నేల ద్వారా వ్యాప్తి చెందే తెగుళ్ల, పురుగులను తక్కువ ఖ ర్చుతో సమర్థవంతంగా నిరోధించవచ్చని తెలిపారు.

ఈ కార్యక్రమంలో ఎస్సార్ విద్యార్థినిలు శ్రీలత, శరణ్య, భవాని, సింధూరావు, గాయత్రి, జ్యోత్స్న, రైతులు తదితరులు పాల్గొన్నారు.

తాండూరి రవీందర్‌కు డాక్టరేట్



నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

కాకతీయ విశ్వవిద్యాలయ తెలుగు విభాగ పరిశోధకుడు తాడూరి రవీందర్ కు విశ్వవిద్యాలయ పరీక్షల నియంత్రణ అధికారి ఆచార్య ఎస్. నరసింహ చారి డాక్టరేట్ ప్రకటించారు, డాక్టర్ తాడూరి రవీందర్ కె.వి. నరేందర్ రచనలు పరిశీలనఅనే అంశం పై విభాగ విశ్రాంత ఆచార్యులు ఆచార్య పంతంగి వెంకటేశ్వర్లు పర్యవేక్షణలో తన సిద్ధాంత గ్రంథాన్ని సమర్పించా రు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలం మేడిగడ్డ అంబట్ పల్లి గ్రామానికి చెందిన డాక్టర్ తాడూరి రవీందర్ ప్రస్తుతం కరీంనగర్ జిల్లా సైదాపూర్ లోని బీసీ గురుకుల కళాశాల ప్రిన్సిపాల్‌గా విధులు నిర్వహిస్తున్నారు. పలువురు బోధనా, బోధనేతర సిబ్బంది, పరిశోధకులు, విద్యార్థులు డాక్టర్ రవీందర్‌ను అభినందించారు.

అగ్రంపహాడ్ జాతరకు పోటెత్తిన భక్తజనం







నవతెలంగాణ-ఆత్మకూర్

ఆత్మకూరు మండలంలో మినీ మేడారం గా ప్రసిద్ధిగాంచిన ఆగ్రంపహాడ్ సమ్మక్క, సారలమ్మ జాతరలో శుక్రవారం అమ్మల రాకతో వన దేవతలను దర్శించుకునేందుకు భక్తులు నిలువెత్తు బంగారంతో తరలివచ్చి తల్లులను దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. దీంతో ఆగ్రంపహాడ్ జాతర భక్తులతో పోటెత్తింది రోడ్లన్నీ భక్తులతో నిండి కిటకిటలాడాయి. ఎక్కడచూసినా భక్తుల కోలాహలం కనిపించింది. అమ్మవార్లను దర్శించుకునేందుకు భక్తులు నానా తంతాలు పడ్డారు. ఎండను సైతం లెక్కచేయక క్యూలైన్లో గంటల కొద్ది నిలుచుని అమ్మవాళ్ళని దర్శించుకునితరించారు.చల్లంగా చూడు తల్లి మళ్లీ వచ్చే జాతరకి మొక్కులను తీర్చుకుంటా మంటూ వనదేవతలను వేడుకున్నారు. జాతరలో ఏడాది పసి పిల్లల నుండి పండు వృద్ధుల వరకు అమ్మవార్లకు తలనీలాలు సమర్పించుకొని మొక్కులు తీర్చుకున్నారు. .

పసాదానికి భక్తులు తీవ్ర ఇక్కట్లు ....

భక్తులు తల్లులకు నిలువెత్తు బంగారం సమర్పించి మొక్కలు తీర్చుకున్న అనంతరం తిరిగిబంగారం ప్రసాదం అందించక పోవడంపై భక్తులు దేవాదాయశాఖ అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. అమ్మవార్ల తీర్థ ప్రసాదాలు మాకు ఇవ్వకపోతే ఎట్లా అంటూ అధికారులను నిలదీశారు.

అమ్మవార్లను దర్శించుకున్న ఎమ్మెల్యే రేవూరి దంపతులు ....

సమ్మక్క- సారక్క అమ్మవార్లను పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి-సునందా దంపతులు కుటుంబ సమేతంగా దర్శించుకొని మొక్కులను చెల్లించుకున్నారు. శుక్రవారం నిండు జాతరలో అమ్మవార్లను దర్శించుకుని మొక్కులు చెల్లించడంఅదృష్టంగా భావిస్తున్నాను అని తెలిపారు. ఈ సందర్భంగా ఆయన ఎమ్మెల్యే రేవూరి మాట్లాడుతూ నియోజకవర్గం ప్రజలకు ఎల్లవేళలా సమ్మక్క సారలమ్మ ఆశీస్సులు ఉండాలన్నారు. నియోజకవర్గ ప్రజలంతా సుఖ సంతోషాలతో చల్లగా ఉండాలని ఆ తల్లులను ప్రార్థించినట్లు తెలిపారు. ఎమ్మెల్యే వెంటా కాంగ్రెస్ మండల అధ్యక్షులు కమలాపురం రమేష్, జాతర చైర్మన్ శీలం రమేష్ యాదవ్, మాజీ వైస్ఎంపీపీ ముద్దం సాంబయ్య, బోరిగం స్వామి ఎండోమెంట్ అధికారి జీ.శేషగిరి, ఎసిపి కిశోర్ కుమార్ సిఐ లు ఆర్.సంతోష్, రవిరాజు, నాయకులు కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

అగ్రంపహాడ్ జాతరలో చల్లా మొక్కులు

మండలంలోని ఆగ్రంపహాడ్ సమ్మక్క-సారక్క అమ్మవార్లను శుక్రవారం పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి కుటుంబ సమేతంగా దర్శించుకుని మొక్కులు సమర్పించుకున్నారు. చల్లా వెంట దామెర వైస్ఎంపీపీ జాకీర్‌అలీ, గూడప్పాడ్ ఎంపీటీసీ బీరం రజనీకర్‌రెడ్డి, పెద్దాపూర్ మాజీ సర్పంచ్ కమలారాజేశ్వర్‌రావు, మాజీ డైరెక్టర్ కాకాని శ్రీధర్ తదితరులు ఉన్నారు.

వన దేవతలకు మొక్కులు చెల్లించుకున్న ప్రజలు

శాయంపేట : మండలంలోని పెద్దకోడపాక రెవెన్యూ శివారులోని జోగంపల్లి మినీ సమ్మక్క-సారలమ్మ జాతరలో తల్లులు గద్దెలపై కొలువుదీరడంతో శుక్రవారం చుట్టుపక్కల గ్రామాల ప్రజలు భారీ సంఖ్యలో తరలివచ్చి తల్లులకు నిలువెత్తు బంగారం సమర్పించి మొక్కలు చెల్లించుకున్నారు. జాతర ఉత్సవ కమిటీ చైర్మన్ అబ్బు ప్రకాష్‌రెడ్డి మల్టీపర్పస్ సిబ్బందితో ఎప్పటికప్పుడు శానిటేషన్ పనులను చేయిస్తూ, బ్లీచింగ్ పౌడర్ ను చల్లించారు. తాగునీటి వసతిని సమకూర్చారు. ఏఆర్ఐ హుస్సేన్, పంచాయతీ కార్యదర్శులు జాతరను పర్యవేక్షించారు.

ఈ కార్యక్రమంలో జాతర ఉత్సవ కమిటీ పాలకవర్గ సభ్యులు, గ్రామ పెద్దలు, భక్తులు పాల్గొన్నారు.

వనదేవతలకు ఎమ్మెల్యే రేవూరి ప్రత్యేక పూజలు

నడికుడ : మండలంలోని కంఠాత్మకూర్ సమ్మక్క-సారకలమ్మ వన దేవతలను శుక్రవారం పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్‌రెడ్డి దర్శించుకున్నారు. జాతర కమిటీ చైర్మన్ రాయిడి రాజిరెడ్డి, వైస్ చైర్మన్ బారాబరి వెంకటస్వామి, గ్రామ కమిటీ అధ్యక్షులు భైరపాక భద్రయ్య ఎమ్మెల్యే రేవూరికి ఘనస్వాగతం పలికారు. అనంతరం అమ్మవార్లకు పసుపు, కుంకుమ, బంగారం సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జాతరలో అందుతున్న వైద్య సదుపాయల గురించి అడిగి తెలుసుకున్నారు.

అమ్మవార్ల దీవెనలతో రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని ఎమ్మెల్యే కోరుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పరకాల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కట్కూరి దేవేందర్ రెడ్డి, రాయపర్తి ఎంపీటీసీ పర్నెం శ్రీలత-మల్లారెడ్డి, గ్రామ కార్యనిర్వాహక అధ్యక్షులు పొన్నం మహేందర్, కంఠాత్మ కూర్ రాజు, కోశాధికారి బొమ్మకంటి విజేందర్, జాతర కమి టీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.







రైతులపై కాల్పులకు వ్యతిరేకంగా ప్రజాసంఘాల నిరసన

నవతెలంగాణ-నర్సంపేట

కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలని దేశ రాజధాని ఢిల్లీలో రైతులు పోరాడుతుండగా పోలీసు కాల్పులతో పొట్టన పెట్టుకొనే చర్యలకు పాల్పడడం అమానుషమని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు నమిండ్ల స్వామి అన్నారు. శుక్రవారం పట్టణంలోని తెలంగాణ అమర వీరులస్థూపం ఎదుట ప్రజాసంఘాల ఆధ్వర్యంలో ఢిల్లీలో రైతుల కాల్పులను నిరసన వ్యక్తం చేశారు. తొలత కాల్పుల్లో మృతి చెందిన కరణ్‌సింగ్‌కు శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా స్వామి మాట్లాడుతూ నరేంద్రమోడీ ఎన్నికల్లో ఇచ్చిన ఏ ఒక్కహామీని అమలు చేయలేదన్నారు. దేశ సంపదను తనకార్పొరేట్ మిత్రులైన ఆధాని,అంబానీలకు కారుచౌకగా అప్పచెప్పాడని విమర్శించారు. ప్రభుత్వ రంగ సంస్థలను అమ్మకం చేసి యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లేకుండా చేశారన్నారు.పెట్రోల్ డీజిల్ ధరలు పెంచడం వల్ల నిత్యావసర వస్తువుల ధరలు అడ్డుఅదుపు లేకండా పెరిగిపోయాయన్నారు. ధరల పెరుగదలతో పేద,మధ్య తరగతి ప్రజ ల జీవన ప్రమాణాలను పూర్తిగా దెబ్బతిన్నాయని ఆందోళన వ్యక్తం చేశారు.

రైతు పండించిన పంటకు పార్లమెంటులో మద్దతు ధరల చట్టం తెస్తానని వ్రాతపూర్వక హామీనిచ్చిన మోడీ రెండేండ్లు గడిచినా ఊసే తీయడం లేదన్నారు. మరో వైపు పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను తుంగలో తొక్కి వినాశకరమైన నాలుగు కార్మిక కోడ్‌లను తీసుకు వచ్చాడని తెలిపారు. ఉపాధిహామీ చట్టానికి నిధులు తగ్గించి గ్రామీణ కూలీలకు పనిదినాలు లేకుండా చేశాడన్నారు.





కేంద్రం ఈ విధానాలపై ప్రజా వ్యతిరేకతను పక్కదారి పట్టించ దానికి మత విద్వేషాలు రెచ్చగొడుతుందని దుయ్యబట్టారు. ఏప్రిల్, మే నెలల్లో రానున్న పార్లమెంట్ ఎన్ని కల్లో తిరిగి అధికారంలోకి రా వడానికి మత రాజకీయాలకు మోడీ నాయకత్వంలోని బీజేపీ ప్రభుత్వం తెరలేపిందన్నారు. వెంటనే ఈ వ్యతిరేక విధానాలను వీడకపోతే వచ్చే ఎన్నికల్లో ప్రజలు తగిన బుద్ధి చెప్పకతప్పదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ప్రజా సంఘాల నాయకులు హన్మకొండ శ్రీధర్, కట్కూరి శ్రీనివాస్‌రెడ్డి, బేంబెలి మాలహాల్‌రావు, బుర్రి ఆంజనేయులు, గద్దమీది బాలకష్ణ, రుద్రారపు లక్ష్మి, జగన్నాధం కార్తీక్,గణిపాక విలియం కేరి, దాసరి నరేష్, ఐటీపాముల వెంకన్న, సుధాకర్, వీరన్న పాల్గొన్నారు.

కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం

కాశిబుగ్గ : కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్‌షా వెంటనే రాజీనామా చేయాలని రైతు సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. రైతాంగంపై జరుగుతున్న హింసకాండ అణిచివేతను నిరసిస్తూ శుక్రవారం సంయుక్త కిసాన్ మోర్చా జాతీయ కమిటీ ఇచ్చిన పిలుపులో భాగంగా కాశిబుగ్గ జంక్షన్‌లో రైతు, కార్మిక సంఘాల ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా రైతు, ప్రజా సంఘాల నాయకులు మాట్లాడుతూ కనీస మద్దతు ధర హక్కుచట్టం కోసం ఛలోఢిల్లీ కార్యక్రమాన్ని నిర్వహించిన రైతులపై బీజేపీ ప్రభుత్వం, హర్యానా రాష్ట్ర ప్రభుత్వం జరిపిన కాల్పుల్లో చరన్‌సింగ్ అనే యువరైతు మృతి చెందాడని, అతని హత్యను నిరసిస్తూ దేశవ్యాప్తంగా బ్లాక్ డే జరుపుతున్నట్లు తెలిపారు. యువరైతు చరణ్‌సింగ్ మరణానికి కారణమైన కేంద్రహోంశాఖ మంత్రి అమిత్‌షా వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. హర్యానా సీఎంకట్టార్, హోంమంత్రి అనిల్‌లపై హత్యానేరం కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు.

బాధిత కుటుంబానికి కోటి రూపాయల నష్టపరిహారం ఇవ్వాలని, పోలీసులు ధ్వంసం చేసిన రైతుల ట్రాక్టర్లకు ఇతర వాహనాలకు నష్టపరిహారం అందించాలని కోరారు. రైతు హత్యాకాండపై సుప్రీంకోర్టు న్యాయమూర్తిచే విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నాయకులు రాచర్ల బాలరాజు, వీరగోని శంకర య్య, సుధమల్ల భాస్కర్, నర్రా ప్రతాప్, గంగులదయాకర్, సుంచు జగదీష్, గన్నారపు రమే ష్, చిర్రసూరి, వ ల్లందాస్ కుమా ర్, మైదం పాణి, ఆరెల్లి ప్ర భాకర్ తదితరులు పాల్గొన్నారు.

కమ్యూనిటీ కో-ఆర్డినేటర్ సాంబిరెడ్డి కుటుంబానికి సెర్ప్ ఉద్యోగుల పరామర్శ

నవతెలంగాణ-ఆత్మకూరు

హనుమకొండ జిల్లా ఆత్మకూరు మండల కేంద్రంలో సెర్ప్ కమ్యూనిటీ కో-ఆర్డినేటర్‌గా విధులు నిర్వహిస్తు ఇటీవల గుండెపోటుతో మృతి చెందిన బీర్ల సాంబిరెడ్డి కుటుంబ సభ్యులను ఉమ్మడి వరంగల్ జిల్లాలోని సెర్ప్ ఉద్యోగ సంక్షేమ సంఘం నాయకులు ప్రతినిధులు పరామర్శించి ప్రగాఢ సంతాపం తెలిపారు. ఈ పరామర్శ కార్యక్రమంలో డిపిఎం చంద్రశేఖర్ ఉమ్మడి వరంగల్ జిల్లా ఉద్యోగ సంఘాల నాయకులు గుండేటి కుమారస్వామి, గోలి కొమురయ్య, పెండ్లి సంపత్, తేరాల కృష్ణమూర్తి, రాజయ్య , హనుమకొండ జిల్లా ప్రతినిధులు బాల సుందర్, రాజు, శ్యామ్సన్, మోహన్ బాబు, ఏపీపీ లలితా దేవి, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.



ఫ్లెక్సీలు చించిన వ్యక్తిపై కేసు నమోదు : ఎస్ఐ హరిత





నవతెలంగాణ-వేలేరు

మండలంలోని ఎర్రబెల్లి మాజీ సర్పంచ్ కాలేరు చిన బాబుపై రాష్ట్రమంత్రి పొన్నం ప్రభాకర్ ఫోటో ఉన్న ఫ్లెక్సీలు చింపినందుకు శుక్రవారం కేసు నమోదు చేసినట్లు వేలేరు ఎస్సై డి.హరిత తెలిపారు. ఎ ర్రబెల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముద్దసాని వరుణ్ వేలేరు పోలీస్ స్టేషన్‌లో చిన్నబాబుపై ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఎస్సై డి.హరిత మాట్లాడుతూ ఎర్రబెల్లి గ్రామంలో మాజీ సర్పంచ్ కాలేరు చిన్నబాబు సమ్మక్క-సారక్క గద్దెలను ఎర్రబెల్లి గ్రామంలో నిర్మించి జాతర నిర్వ హిస్తున్నాడు. అదేక్రమంలో ఈ సంవత్సరం జాతర ఉత్సవాల్లో పాల్గొనే విధంగా రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌ను జాతరకు రావాలని ఆ హ్వానించడం జరిగిందన్నారు. పొన్నం ప్రభాకర్ తనకున్నటువంటి బిజీ షెడ్యూల్ వల్ల జాతరకు రాలేకపోతున్నానని తెలిపారు. దీనివల్ల కాలేరు చిన్నబాబు అసహనంతో మంత్రి ప్రభాకర్‌ను దూషిస్తూ అతని ఫ్లెక్సీలను జాతరలో చించి వేసి అగౌరవపరచాడని పొన్నం ప్రభాకర్‌ను ఎప్పుడు కూడా గ్రామంలోనికి రాకుండా అడ్డుకోవాలని ఎర్రబెల్లి గ్రామ ప్రజలను రెచ్చగొట్టినట్లు ఫిర్యాదులో తెలిపారన్నారు. ముద్దసాని వరుణ్ ఫిర్యాదు మేరకు కాలేరు చిన్నబా బు పై కేసు నమోదు చేసి విచారణ చేస్తున్నట్లు తెలిపారు. మండలంలో ఏదేని కార్యక్రమం నిమ్మిత్తం ఫ్లెక్సీలు నిర్మిస్తే కార్యక్రమ అనంతరం నిర్మించినవారే బాధ్యతగా తొలగించాలని ఎస్సై హరిత మండల ప్రజలకు తెలిపారు.

గవర్నర్, సీఎం పర్యటనలో పోలీసుల ఓవరాక్షన్..

- ఆ నాలుగు గంటలు తాగునీటికి తండ్లాట..
- మీడియాను అడ్డుకున్న పోలీసులు
- పోలీసులు, అధికారులపై నిరసనలు..

నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి

రాష్ట్ర గవర్నర్ తమిళిసై, సీఎం రేవంత్‌రెడ్డి పర్యటనలతో మేడారం గద్దెల వద్ద క్యూలైన్‌లలో సందర్శనానికి వెళ్లే ప్రజలను నిలిపివేయడంతో సుమారు 3-4 గంటలు ఎండలో తాగునీటికి తండ్లాడిండ్రు.. గవర్నర్, సీఎంల రాక నేపథ్యంలో గద్దెలు శుభ్రం చేయడానికి సమయం తీసుకోవడం, వారి సందర్శనమయ్యేంత వరకు భక్తులను ఆపివేయడంతో ఎండలో ఉక్కపోతలో గంటలు, గంటలు నిలబడి పలువురు అస్వస్థతకు గురయ్యారు. సీఎం రేవంత్‌రెడ్డి ప్రెస్‌మీట్‌కు వెళ్తున్న పాత్రికేయులను సైతం పోలీసు అధికారులు ఓవరాక్షన్ చేసి అడ్డుకోవడంతో ప్రెస్‌మీట్‌కు చాలా మంది పాత్రికేయులు హాజరు కాలేకపోయారు. దీంతో పోలీసు అధికారుల ప్రవర్తనపై పాత్రికేయులే కాకుండా భక్తులు తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. ట్రైనీ అధికారుల వ్యవహారశైలిపై భక్తులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఒకానొక దశలో సీఎం డౌన్.. డౌన్.. సీతక్క డౌన్ డౌన్ అంటూ నినాదాలు చేయగా, పాత్రికేయులు పోలీసుల జులుం నశించాలి అంటూ నినాదాలు చేశారు. క్యూలైన్‌లలో సుమారు 3-4 గంటలపాటు ఎండలో దర్శనానికి వేచి వుండడంతో ఒకవైపు ఎండకు, ఉక్కపోతకు తాగడానికి నీరు కూడా లేకపోవడంతో భక్తులు తీవ్ర అసౌకర్యానికి గురయ్యారు. పలువురు అస్వస్థతకు గురికాగా వారి విషయం తెలిపి వారిని లోపలకి అనుమతించండి అని అధికారుల దృష్టికి తెచ్చినా అధికారులు కనికరించకపోవడం విమర్శలకు తావిచ్చింది.





క్రీడాకారుల నైపుణ్యాన్ని వెలికి తీయాలి : పాలకుర్తి రెండవ ఎస్ఐ లింగారెడ్డి

- చెన్నూరులో ఖేలో ఇండియా సెంటర్ ప్రారంభం

నవతెలంగాణ-పాలకుర్తి

గ్రామీణ ప్రాంత క్రీడాకారుల్లో దాగి ఉన్న నైపుణ్యాన్ని వెలికి తీసేందుకు ఉచిత కబడ్డీ శిక్షణ కేంద్రాలు దోహదపడతాయని పాలకుర్తి రెండవ ఎస్సై లిం గారెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని చెన్నూరు ఉన్నత పాఠశాలలో కేం ద్ర ప్రభుత్వం ప్రారంభించిన ఖేలో ఇండియా సెంటర్‌ను నేషనల్ కబడ్డీ క్రీడా కారుడు, ఖేలో ఇండియా సెంటర్ కోచ్ ఓరుగంటి సురేష్‌తో కలిసి ప్రారంభించారు. అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు మరియ జత్రుత అధ్యక్ష తన జరిగిన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లోని కబడ్డీ క్రీడాకారులను ప్రోత్సహించి క్రీడాకారుల నైపుణ్యాన్ని వెలికి తీసేందుకు కేంద్ర ప్రభుత్వం 2017-18లో గ్రామీణ ప్రాంతాల్లో 1000 కేంద్రాలను ఏర్పాటు చేయాలని నిర్ణయించిందని తెలిపారు. ఉమ్మడి వరంగల్ జిల్లాలో జనగామ, భూపాలపల్లి జిల్లాలను ఎంపిక చేశారని తెలిపారు. జనగామ జిల్లాలో పాలకుర్తి మండలం చెన్నూరు ఉన్నత పాఠశాలను ఎంపిక చేసి గ్రామీణ స్థాయి కబడ్డీ క్రీడాకారులకు శిక్షణ ఇస్తున్నారని అన్నారు. ఖేలో ఇండియా సెంటర్ ద్వారా ప్రతి క్రీలాకారుడు తమ నైపుణ్యాన్ని, ప్రతిభను వెలికి తీసేందుకు ప్రత్యేక శ్రద్ధ చూపాలని సూచించారు. జిల్లాయువజన క్రీడల శాఖ ఆదేశాల మేరకు చెన్నూ రులో శిక్షణ కేంద్రం ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. ఆసక్తిగల కబడ్డీ క్రీడాకారులుఅకాడమీలో తమపేరు నమోదు చేసుకునేందుకు 76610 95550 నంబర్‌ను సంప్రదించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మహాత్మ స్పోర్ట్స్ క్లబ్ అధ్యక్షులు గంట రవీందర్, విద్యాశాఖ మండల నోడల్ అధికారి పోతుగంటి నర్సయ్య, ఎంపీటీసీ పుస్కూరి కళింగరావు, మాజీ ఎంపీపీ కారు బోతుల శ్రీనివాస్ గౌడ్, జనతా యూత్ అధ్యక్షులు దొంతమల్ల గణేష్, మహమ్మద్ అబ్బాస్, కారుపోతుల వెంకటయ్య, జంపాల అంజయ్య, జోడు సంతోష్, వ్యాయామ ఉపాధ్యాయుడు కూటికంటి శ్రీనివాస్, మోగులగాని నరేష్, బెల్లంకొండ సాయి తదితరులు పాల్గొన్నారు.

సమ్మక్క సారలమ్మను దర్శించుకున్న ఎమ్మెల్యే యశస్విని రెడ్డి

నవతెలంగాణ-పాలకుర్తి

తెలంగాణ కుంభమేళ, మేడారం మహా జాతర సందర్భంగా పాలకుర్తి నియోజకవర్గం ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డితో పాటు కాంగ్రెస్ పాలకు ర్తి నియోజకవర్గం ఇన్చార్జి హనుమాండ్ల ఝాన్సీ రెడ్డిలు శుక్రవారం దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అంతకు ముందు ములుగు సమీపంలో గల గట్టమ్మను దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాలకుర్తి నియోజకవర్గం ప్రజలు సుభిక్షంగా ఉండాలని వేడుకున్నట్లు తెలిపారు.



విద్యుత్‌షాక్‌తో గర్భిణీ మృతి

నవతెలంగాణ-పాలకుర్తి

విద్యుత్ షాక్‌తో గర్భిణీ మహిళా మృతి చెందిన సంఘటన శుక్రవారం మండలంలోని నర్సింగాపురం తండాలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని నరసింగపురం తండాకు చెందిన గుగులోతు స్వాతి (23) రేకుల ఇంటిపై బట్టలు ఆరేస్తుండగా విద్యుత్‌షాక్‌తో మృతి చెందిందని తెలిపారు. మృతురాలి ఇంటితోపాటు అదే తండాకు చెందిన భూక్య యాకయ్య ఇల్లు పక్కపక్కనే ఉంటాయని, యాకయ్య ఇల్లు రేకులదని తెలిపారు. యాకయ్య ఇంటిమీటరు వద్ద వైర్లు పేలి ఉండడంతో రేకులకు విద్యుత్ సరఫరా అయిందని, ఇంటి పక్కనే ఉన్న స్వాతి బట్టలు ఆరేస్తుండగా ఈ ఘటన చోటు చేసుకుందన్నారు. యాకయ్య ఇంటిదగ్గర లేడని కుటుంబంతో కలిసి స్టేషన్‌ఘనపూర్ మండలం ఇప్పగూడెంలో జరుగుతున్న మేడారం జాతరకు వెళ్లినట్లు తెలిపారు. స్వాతిని రక్షించబోయిన రాజు, లలిత, రాకేష్‌లకు విద్యుత్ షాక్ తగిలిందన్నారు. విద్యుత్ షాక్‌కు గురైన జ్యోతిని మెరుగైన వైద్యం కోసం పాలకుర్తి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా స్వాతి అప్పటికే మృతి చెందిందని వైద్యులు తెలిపారు. దీంతో నర్సింగాపురం తండాలో విషాదం నెలకొంది. సంఘటనస్థలాన్ని పాలకుర్తి సీఐగట్ల మహేందర్ రెడ్డితో పాటు ఎస్సైలు మోడం సాయి ప్రసన్న కుమార్, లింగారెడ్డి, యాకూబ్ హుస్సేన్ సందర్శించి పరిశీలించారు. మృతురాలి బంధువుల ఫిర్యాదు మేరకు కేసునమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.



మున్సిపాలిటీలో పాలన గాడిన పడేనా..?

- తాగునీటి సరఫరా, పారిశుధ్య నిర్వహణ అంతంతే
- పెరిగిన భూ ఆక్రమణలు, అనుమతి లేకుండా నిర్మాణాలు
- కొత్త కమిషనర్‌కు సమస్యల స్వాగతం




రిపేరులో ఉన్న మిషన్ భగీరథ పైప్ లైన్


ప్లాస్టిక్ వ్యర్థాలతో నిండిన ఖాళీ స్థలం


మురుగు నీటితో నిండిన కాలువ

నవతెలంగాణ-తొర్రూరు

మహబూబాబాద్ జిల్లా తొర్రూరు మున్సిపాలిటీలో అనేక సమస్యలు రాజ్యమేలుతున్నాయి. పారిశుధ్య నిర్వహణ అంతంత మాత్రంగానే ఉండగా పలు కాలనీల్లో, వార్డుల్లో తాగునీరు సక్రమంగా అందని పరిస్థితి. ప్రధానంగా నానాటికి విస్తరిస్తున్న పట్టణంలో అసైన్డ్, ప్రభుత్వ భూములనే తేడా లేకుండా అక్రమార్కులు కబ్జాకు పాల్పడుతున్నారు. దొడ్డి దారిన విక్రయిస్తూ అందిన కాడికి దండుకుంటున్నారు. కొత్తగా బాధ్యతలు చేపట్టిన కమిషనర్ ప్రత్యేక దృష్టి సారించి సమస్యలు పరిష్కరించేలా చొరవచూపాలని కోరుకుంటున్నారు. ఉన్నతాధికారుల పర్యవేక్షణ లోపించడం,గతకమిషనర్ అంతగా పట్టించుకోకపోవడంతో మున్సిపాలిటీలోని పలు విభాగాల అధికారులు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారు. సమయపాలన పాటించకపోగా, ఎప్పుడు విధులకు హాజరవుతున్నారో కూడా తెలియని పరిస్థితి. సిటిజన్ చార్టర్ ప్రకారం ప్రజలకు సేవలు అందడం లేదు. దీనికి తోడు పలు కీలక విభాగాల అధికారులు చేయి తడపందే పనులు చేయడం లేదనే విమర్శలు సైతం వ్యక్తం అవుతున్నాయి.

ఆగని భూ ఆక్రమణలు..? అక్రమవెంచర్లు..?

కొంతమంది రియల్ వ్యాపారస్తులు,భూబకాసురులు ప్రభుత్వ, అసైన్డ్ భూములనే తేడా లేకుండా ఖాళీ స్థలం కనిపిస్తే చాలు కబ్జా చేస్తున్నారు. వాటిని లేఔట్లుగా మార్చి ప్లాట్లను విక్రయిస్తూ అనతి కాలంలోనే కోట్లకు పడగెత్తుతున్నారు. వీటితోపాటు పట్టణంలోని డ్రైనేజీలు, ఖాళీగా ఉన్న స్థలాలను సైతం కబ్జా చేసి ఎలాంటి అనుమతి లేకుండా అక్రమంగా నిర్మాణాలను కొనసాగిస్తున్నారు. ఫుట్పాతులను సైతం ఆక్రమించి అక్రమంగా డబ్బాలు ఏర్పాటు చేసుకుంటున్నారు. ఇదంతా మున్సిపాలిటీ అధికారులకు, పాలక మండలికి తెలిసినప్పటికీ పట్టించుకోవడంలేదనే విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. వీటిపై కూడా ఝులిపిస్తే తప్ప అక్రమాలకు అడ్డుకట్ట పడదనే అభిప్రాయం వ్యక్తం అవుతుంది. తొర్రూరు మున్సిపల్ పరిధిలో విచ్చలవిడిగా వెంచర్లు ప్రారంభించారు. మున్సిపాలిటీ పరిధిలో 18 అక్రమ వెంచర్లను అధికారులు గుర్తించారు. కానీ నేటి వరకు ఏలాంటి చర్యలు చేపట్టలేదు. అధికారులు, పాలకమండలి కనుసన్నల్లోనే అక్రమ వెంచర్లు నడుస్తున్నాయనే విమర్శలు లేకపోలేదు. దీనివల్ల ప్రభుత్వానికి రావాల్సిన ఆదాయం కోల్పోతున్నారు.

పారిశుద్ధ్యం, తాగునీటికి తప్పని ఇబ్బందులు

మేజర్ గ్రామపంచాయతీగా ఉన్న తొర్రూరు మున్సిపాలిటీ స్థాయికి ఎదిగినప్పటికీ సేవలు మాత్రం ప్రజలకు ఇంకా ఆ స్థాయిలో అందడం లేదనే విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. 16 వార్డులు కలిగి ఉన్న తొర్రూరు మున్సిపాలిటీలో పారిశుధ్య నిర్వహణ అస్తవ్యస్తంగా తయారైంది. సిబ్బంది సరిపడా లేకపోవడం, చెత్తను తరలించే వాహనాలు సకాలంలో రాకపోవడంతో పలు వీధుల్లో రోడ్లపై ఎక్కడ చెత్త అక్కడే దర్శనమిస్తుంది. అనేక వార్డుల్లో, కాలనీలో మిషన్ భగీరథ నీరు సక్రమంగా అందడం లేదు. రోజు విడిచి రోజు పట్టణంలో నీటిని సరఫరా చేయాల్సి ఉండగా ఒక్కొక్క వార్డులో వారం రోజులైనా తాగునీరు సరఫరా కావడం లేదు. ప్రతినిత్యం ఏదో ఒక వార్డులో పైపులు పగలడం, రిపేర్ల సాకుతో వారాల తరబడి తాగునీరు అందించకపోవడం పట్టణ ప్రజలను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తుంది. ఇప్పుడే తాగునీటి సమస్య ఇలా ఉంటే రాబోయే వేసవిలో ఈ సమస్య మరింత జఠిలమయ్యే పరిస్థితి కనిపిస్తుంది. పలు వార్డుల్లోని డ్రైనేజీల్లో చెత్త పేరుకుపోయి మురుగునీరు రోడ్లపైకి వస్తుంది.

అసంపూర్తిగా మార్కెట్..?

పట్టణ ప్రజలకు స్వచ్ఛమైన కూరగాయలు, మటన్ చికెన్ ఫిష్ అందించాలని ఉద్దేశంతో గత ప్రభుత్వం సమీకృత వెజ్ నాన్ వెజ్ మార్కెట్‌ను ప్రారంభించారు. కానీ కూరగాయల మార్కెట్ ఒక్కటే నిర్వహిస్తున్నారు. మటన్, చికెన్, ఫిష్ రోడ్లపై ఫుట్పాత్ మీద అమ్ముతున్నారు. దీనిని నియంత్రించడంలో అధికారులు, ప్రజా ప్రతినిధులు పూర్తిగా విఫలమైనారు.

కలతప్పిన చిల్డ్రన్స్ పార్క్..?

పట్టణ ప్రజలు, వృద్ధులు, చిన్నపిల్లలు ఉదయం, సాయంత్రం వేళల్లో సేద తీరేందుకు మున్సిపాలిటీ పరిధిలో ఏర్పాటు చేసిన నెమరుకొమ్ముల యతి రాజారావు స్మారక చిల్డ్రన్స్ పార్క్ సరైన మెయింటెనెన్స్ లేక కలతప్పుతోంది. చెత్తాచెదారం ఎక్కడిది అక్కడే ఉంది. నీళ్ల లేక మొక్కలు ఎండిపోతున్నాయి. పార్కుకు వెళ్లిన వారికి ఆహ్లాదకరమైన వాతావరణం కనిపించడం లేదు.



తొర్రూరు మున్సిపాలిటీగా ఏర్పడిన తర్వాత ప్రజలకు ఆశించిన మేర సేవలు అందడం లేదు. పారిశుధ్యం, తాగునీటి సరఫరా, పరిపాలన వ్యవస్థ అస్తవ్యస్తంగా ఉంది. మున్సిపాలిటీ ఆదాయ, వ్యయాలపై, అక్రమ నిర్మాణాలపై, అభివృద్ధి పనులపై సమగ్ర దర్యాప్తు జరిపించాలి. పూర్తిస్థాయి సిబ్బందిని నియమించాలి. పరిపాలన మెరుగుపడేలా జిల్లా అధికారులు చర్యలు చేపట్టాలని తొర్రూరు సీపీఐ ఎం జిల్లా కమిటీ సభ్యులు బొల్లం అశోక్ డిమాండ్ చేశారు.

తాగునీటి ఎద్దడి రాకుండా చర్యలు చేపడతాం : పుట్టల శాంతి కుమార్, మున్సిపల్ కమిషనర్



సమస్యల పరిష్కారానికి అధికారులు, ప్రజా ప్రతినిధులు, ప్రజల సహకారంతో కృషి చేస్తా. తాగునీటి సరఫరాలో సమస్య తలెత్తకుండా ప్రత్యేక కార్యాచరణ సిద్ధం చేస్తాం. పారిశుధ్య నిర్వహణ పరంగాను సమస్య తలెత్తకుండా చర్యలు చేపడతాం. అన్ని విభాగాల అధికారులతో త్వరలోనే సమావేశం ఏర్పాటు చేసి మున్సిపాలిటీ అభివృద్ధికి అనుసరించాల్సిన కార్యాచరణపై దిశా నిర్దేశం చేస్తా. ప్రజలు కూడా పన్నుల సకాలంలో చెల్లించి పట్టణాభివృద్ధికి సహకరించాలి.

బడ్జెట్ ఉన్నా బిల్లులు చెలించడం లేదు..?!

చేతులెత్తేసిన ఏజెన్సీ - ఇబ్బందులు పడుతున్న సిబ్బంది

నవతెలంగాణ-జనగామ

జనగామ జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ (ఎస్సీ సంక్షేమ శాఖ) ఆధ్వర్యంలో పని చేస్తున్న అవుట్ సోర్సింగ్ వర్కర్లు వేతనాలు అందక పోవడంతో కుటుంబ పోషణ భారంగా మారిందని కార్మికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సంబంధిత అవుట్ సోర్సింగ్ కాంట్రాక్టర్ చేతులెత్తేశారు. అధికారులు బిల్లులు చేయడం లేదని, తాము వర్కర్లకు డబ్బులు ఇవ్వలేమని దాటవేస్తున్నారు. దీంతో వర్కర్లు వేతనాల కోసం జిల్లా ఎస్సీ సంక్షేమ కార్యాలయం చుట్టూ తిరిగి తిరిగి బేజారైపోతున్నారు. జిల్లాలో మెత్తం 16 ఎస్సీ హాస్టల్స్‌లో 720 మంది విద్యార్థులు వసతి పొందుతున్నారు. అందులో 12 ప్రీమెట్రిక్ హాస్టల్స్‌లో 451 మంది విద్యార్థులు,4 పోస్టుమెట్రిక్ హాస్టల్స్‌లో 269 మంది విద్యార్థులు వసతి పొందుతున్నారు. ప్రీమెట్రిక్ హాస్టల్స్‌లో 7 బాలుర, 5 బాలికల వసతి గృహాలు ఉన్నాయి.వీటిలో 209 మంది బాలురులు, 242 మంది బాలికలు ఉన్నారు. అలాగే 4 పోస్టు మెట్రిక్ హాస్టల్స్‌లో 4 బాలురు, 2 బాలికల హాస్టల్స్ ఉన్నాయి. వీటిలో 130 మంది బాలురు, 139 మంది బాలికలు వసతిని పొందుతున్నారు. ఈ హాస్టల్స్‌లో ప్రభుత్వం 15మంది అవుట్ సోర్సింగ్ క్రింద ఏజెన్సీల ద్వారా వర్కర్లను నియమించారు. సంబంధిత అవుట్ సోర్సింగ్ ఎజెన్సీ డబ్బులు చెల్లించలేమని చేతులు ఎత్తేసింది. దీంతో వర్కర్లు రోడ్డున పడ్డారు. గత 8 నెలలుగా వేతనాలు అందక ఎస్సీ హాస్టల్ వర్కర్లు అవస్థలు పడుతున్నారు. వీరికి కనీస వేతన చట్టం వర్తించకుండా ప్రభుత్వం నెలకు 12వేల రూపాయలు చెల్లించేలా అవుట్ సోర్సింగ్ విధానం పైన ఎజెన్సీ ద్వారా కార్మికులతో పని చేయించుకుంటుంది. చేసిన పనికి కనీసం డబ్బులు రాక, ఇతర పనులు చేసుకునే వీలులేక తమ కుటుంబాలు అర్థాకలితో అలమటిస్తున్నామని కార్మికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

బడ్జెట్ ఉన్నా బిల్లులు చెల్లించని వైనం....

కాంట్రాక్ట్ వర్కర్లకు బిల్లు చేల్లించేందుకు ప్రభుత్వం బడ్జెట్ విడుదల చేసి 6 నెలలు కావస్తుంది. అయినా అధికారులు బిల్లులు చేయక పోవడంతో వర్కర్లకు వేతనాలు చెల్లించడంలో ఆలస్యమవుతుందని చెప్పవచ్చు. దీంతో కార్మికుల బ్రతుకులు సాగడం దనదిన గండంగా మారింది.ఈ విషయం అనేక మార్లు జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లినా ఫలితం లేకుండా పోయిందని వర్కర్లు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

అధికారుల సమన్వయ లోపం...

ఎస్సీ సంక్షేమ జిల్లా కార్యాలయంలో అదికారుల లోపం హాస్టల్ కార్మికుల పాలిట శాపంగా మారింది. జిల్లా సాంఘిక సంక్షేమ అధికారి కొర్నెలియస్, కార్యాలయం సూపరింటెండెంట్ కుమారస్వామిల మధ్య సమన్వయ లోపం వలన పనులు సక్రమంగా నిర్వహించడం లేదనే విమర్శలు ఉన్నాయి. గత కొన్ని నెలలుగా ఫైల్స్ పెండింగ్‌లో ఉన్నట్లు తెలుస్తుంది. ఈ విషయం జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లగా సదరు జిల్లా అధికారిని, సూపరింటెండెంట్‌ను మందలించినట్లు తెస్తుంది.

ఇబ్బందులు పడుతున్నాం : కల్లకోలు రజిత, కాంట్రాక్టు వర్కర్



వచ్చే కాస్త తక్కువ డబ్బులైనా గత 8 నెలలుగా అందడం లేదు. దీంతో కుటుంబ పోషణ ఇబ్బందిగా మారింది.అనేక సార్లు బిల్లులు చేయమని సూపరింటెండెంట్ కుమారస్వామిని అడిగేతే జిల్లా అధికారి కొర్నెలియస్ వద్ద ఫైల్ ఉందని చెప్పుతూ ఉన్నాడు. నెలలు గడుస్తున్నా మాకు జీతం డబ్బులు అందడం లేదు.

అధికారులు పట్టించుకోవడం లేదు : గద్దం భారతమ్మ, వర్కర్



తమకు వేతనాలు చెల్లించే బిల్లులను జిల్లా కార్యాలయంలో అధికారులు చేయడం లేదు.దీంతో మాకు వేతనాలు అందడంలేదు. నెలల కొద్ది డబ్బులు అందడం లేదు. అవస్థలు పడుతున్నాం. కుటుంబ పోషణ ఇబ్బందిగా మారింది. అధికారులు స్పందించి ఇప్పటికైనా 8 నెలల వేతనాలు ఇప్పించి మమ్ములను ఆదుకోవాలని కోరుతున్నాం.

కార్మికులకు వెంటనే వేతనాలు చెల్లించాలి : చుంచు విజేందర్ సీఐటీయూ జిల్లా నాయకులు

విద్యార్థులకు భోజనం వండి పెట్టే వర్కర్లకు వెంటనే వేతనాలు చెల్లించాలని సీఐటీయూ జిల్లా నాయకులు చుంచు విజయేందర్ డిమాండ్ చేశారు.గత ఎనిమిది నెలలుగా వేతనాలు అనగా అవుట్సోర్సింగ్ హాస్టల్ వర్కర్లు ఇబ్బందులు పడుతున్నారన్నారు.ప్రభుత్వం బడ్జెట్ విడుదల చేసినప్పటికీని అధికారుల సమన్వయ లోపంతో బిల్లులు చేయడంలో ఆలస్యం కావడం అధికారుల నిర్లక్ష్యంఅన్నారు. 8 నెలల బిల్లులను చేసి వెంటనే వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు.

మేడారంలో ట్రాఫిక్ జామ్

15 కిలోమీటర్ల మేరకు రద్దీ - ప్రయాణీకుల అవస్థలు

నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి

మేడారం జాతరలో ట్రాఫిక్ జామ్‌తో గత రెండ్రోజులుగా ప్రయాణీకులు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. గురువారం ప్రారంభమైన ట్రాఫిక్ జామ్, శుక్రవారానికి పరాకాష్టకు చేరింది. తాడ్వాయి-మేడారం మధ్య సుమారు 8-10 కిలో మీటర్లు, తాడ్వాయి మండలకేంద్రానికి ముందు 5-6 కిలోమీటర్ల మేరకు ట్రాఫిక్ జామ్ కావడంతో ఆర్టీసి బస్సుల్లో జాతరకు వెళ్తున్న ప్రయాణీకులకు చుక్కలు కనిపించాయి. శుక్రవారం ఉదయం నుండి రాత్రి వరకు ఇదే పరిస్థితి తారసపడడంతో ప్రయాణీకులు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు. జాతీయ రహదారి 163పై పలు నిర్మాణాలు పూర్తి కాకపోయినా ఇబ్బందులు జరుగలేదు. కాని తాడ్వాయి-మేడారం మధ్య తీవ్ర రద్దీ నెలకొనడం గమనార్హం. గురువారం సమ్మక్క రానుండడంతో రద్దీ పెరుగుతుందని అంచనా వున్నప్పటికీ పోలీసు అధికారులు, ఆర్టీసి అధికారులు సమన్వయంతో రద్దీని నియంత్రించడంలో విఫలమయ్యారు. పోలీసులు 14 వేల మంది, ఆర్టీసి 15 వేల మంది సిబ్బందిని నియమించినా ట్రాఫిక్ జామ్‌ను నియంత్రించలేకపోవడం వైఫల్యంగా పరిణమించింది.మేడారంలో సుమారు 15-18 కిలోమీటర్ల మేరకు ట్రాఫిక్ జామ్ కావడంతో జాతరకు వెళ్లేవారికి, జాతర నుండి ఇంటికి వెళ్లే వారికి తీవ్ర ఇబ్బందులు తప్పలేదు. పోలీసు అధికారులు, ఆర్టీసి అధికారులు సమన్వయం చేసుకోవడంతో విఫలమయినట్లు స్పష్టంగా కనిపించింది. బుధవారం జాతర ప్రారంభం కాగా, అదేరోజు సారలమ్మ, పగిడిద్దరాజు, గోవిందరాజులను గద్దెలపై వడ్డేలు ప్రతిష్టించారు. గురువారం సమ్మక్క రానుండడంతో ప్రజలు పెద్ద సంఖ్యలో వస్తారని తెలిసినా, వచ్చే వారి కోసం, సమ్మక్క గద్దెలపై కొలువతీరాక మధ్యరాత్రి నుండే తిరుగు ప్రయాణం ప్రారంభమవుతుంది. వచ్చే ప్రయాణీకులు, వెళ్లే ప్రయాణీకులను సరైన విధంగా అంచనా వేసి బస్సులను నడుపాల్సి వుంటుంది. ఈ అంచనాలో అధికారులు విఫలమైన నేపథ్యంలో మేడారం నుండి ఇంటికి వెళ్లే ప్రయాణీకులు తిరుగు ప్రయాణంలో తాడ్వాయి అర్ధగంటలో చేరాల్సి వుండగా, అదనంగా గంటన్నర పట్టింది. దీంతో తీవ్ర అసౌకర్యానికి గురయ్యారు.



రెండువైపులా ట్రాఫిక్ జామ్..

వరంగల్ నుండి మేడారానికి వయా తాడ్వాయి వచ్చే క్రమంలో తాడ్వాయి మండలకేంద్రానికి సుమారు 5-6 కిలోమీటర్ల ముందు నుండి ట్రాఫిక్ జామ్ కావడంతో తీవ్ర సమస్యలు ఎదురయ్యాయి. తాడ్వాయి నుండి మేడారానికి వెళ్లడానికే 2.00 గంటల నుండి 2.30 గంటల సమయం పట్టడం గమనార్హం. మేడారం నుండి తాడ్వాయికి వచ్చే క్రమంలోనూ ఇదే సమస్య ఎదురైంది. గురువారం సాయంత్రం నుండి ప్రారంభమైన ఈ ట్రాఫిక్ జామ్‌ను అధికారులు సమన్వయంతో నియంత్రించడంలో విఫలమవడం విమర్శలకు తావిచ్చింది.

సిబ్బంది వున్నా గస్తీ సున్నా..

అటు పోలీసు శాఖ 14 వేల మంది సిబ్బందిని, ఇటు ఆర్టీసి అధికారులు సైతం 15 వేల మంది సిబ్బందిని నియమించి సర్వీసులను నడిపారు. అయినా ట్రాఫిక్ రద్దీని మాత్రం నియంత్రించలేకపోవడం ప్రధాన వైఫల్యంగా కనిపించింది. శుక్రవారం, శనివారం మధ్యాహ్నం వరకు ఇదే పరిస్థితి వుండే అవకాశం లేకపోలేదు. దీంతో జాతరకు వెళ్లిన వారు, వెళ్లి వస్తున్న వారు తీవ్ర అసహనం వ్యక్తం చేశారు.







మేడారం జాతరలో సీఎం రేవంత్ రెడ్డి పర్యటన దృశ్యాలు

నంది మేడారంలో మొక్కులు సమర్పించిన ఎమ్మెల్యే

నవతెలంగాణ-బయ్యారం

మండలంలోని నామలపాడు గ్రామ పంచాయతీలో సమ్మక్క, సారలమ్మ నంది మేడారం దేవతలను శుక్రవారం ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య దర్శించుకున్నారు. శుక్రవారం ఆలయంలో సమ్మక్క సారలమ్మ వన దేవతలు గద్దెలపై ఉండడంతో మండలంలోని ప్రజలతోపాటు, సమీపంలోని జిల్లాల నుంచి వచ్చిన ప్రజలు వన దేవతలను దర్శించుకుని తమ మొక్కులను చెల్లించుకున్నారు. ఆలయ ప్రాంగణం ప్రజలతో కిటకిటలాడింది. భక్తులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా ఆలయ నిర్వాహకులు పూర్తి ఏరాట్లను చేశారు. తోపులాట జరగకుండా పోలీసులు బందోబస్తు నిర్వహించారు. అనంతరం ఎమ్మెల్యే వన దేవతలకు ప్రత్యేక పూజలు చేసి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కుంజా కిరణ్, కాంగ్రెస్ నాయకులు బొగ్గరపు నాగేశ్వరరావు, మాతంగి ఉపేందర్, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

గంధంపల్లిలో మొక్కులు చెల్లించిన ఎమ్మెల్యే...

గంధంపల్లిలోని సమ్మక్క సారలమ్మ ఆలయాన్ని ఎమ్మెల్యే కనకయ్య దర్శించుకొని మొక్కును చెల్లించుకున్నారు. ఆలయం చుట్టూ ప్రదక్షిణలు చేసి తులాభారం ద్వారా తన మొక్కు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో భూక్యా ప్రవీణ్, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



నూతన కలెక్టర్‌గా రిజ్వానా భాషా షేక్

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్



జనగామ జిల్లానూతన కలెక్టర్‌గా రిజ్వానా భాషా షేక్ నియామకం అయ్యారు. ప్రస్తుతం ఆయన వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్‌గా విధులు నిర్వహిస్తున్నారు. దాదాపు మూడేళ్లకుపైగా జిల్లా కలెక్టర్‌గా పనిచేస్తున్న సిహెచ్.శివలింగయ్యను ప్రభుత్వం రెండు రోజుల క్రితం బదిలీ చేసింది. సాధారణ పరిపాలన శాఖలోరిపోర్టు చేయాల్సిందిగా ఆయనను ఆదేశించారు.



కనీస వేతన చట్టాన్ని అమలు చేయాలి

- వ్యాకాసా మండల కార్యదర్శి గుండగాని మధుసూదన్

నవతెలంగాణ-మరిపెడ

పెరిగిన ధరలకు అనుగుణంగా కనీస వేతన చట్టాన్ని సవరించి వ్యవసాయ కార్మికులకు కనీస వేతనం 600 రూపాయలు ఇవ్వాలని వ్యవసాయ కార్మిక సంఘం మరిపెడ మండల కార్యదర్శి గుండగాని మధుసూదన్ డిమాండ్ చేశారు. శుక్రవారం గుండెపుడి గ్రామంలో వ్యవసాయ కార్మిక సంఘం ప్రజా సంఘాల సభ్యత్వ నమోదు చేశారు. ఈ సందర్భంగా మధుసూదన్ మాట్లాడుతూ కేంద్రంలో బీజేపీ అధికారంలోకి వచ్చాక పెట్రోల్, డీజిల్, వంట గ్యాస్, నిత్యావసర సరుకుల ధరలు విపరీతంగా పెరిగాయని, వీటిని కొని తినలేని పరిస్థితుల్లో వ్యవసాయ కార్మికులు ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. విద్య, వైద్యం ఖర్చులు భరించలేని భారంగా మారాయని, వ్యవసాయ కార్మికులకు సంక్షేమానికి ప్రత్యేక లేబర్ డిపార్ట్మెంట్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మికులు బాష్పంగు ఉప్పలమ్మ, భాష్పంగు మదర్, రేణుక, వెంకటమ్మ, సాయమ్మ, లచ్చమ్మ, విజయ, రాములమ్మ, తదితరులు పాల్గొన్నారు.



మండలంలో నాగాలాండ్ బృందం పర్యటన

నవతెలంగాణ-లింగాలఘనపురం

మండల కేంద్రంలో సంతోషిమాత గ్రామైక్య సంఘం, శుభాంజలి మండల సమాఖ్య లింగాలగణపురం సమావేశానికి ఏపీఎంఏఎస్ ఆధ్వర్యంలో నాగాలాండ్ రాష్ట్ర ఈసీఎస్ అధికారుల బృందం శుక్రవారం సందర్శించారు. ఏపీఎంఏఎస్ అధికారి శ్రీనివాస్, ఏపీఎం శంకరయ్య, సీసీలు శ్రీకాంత్ రెడ్డి, వెంకట్, మల్లేశ్, సీబీవో ఆడిటర్ గోవర్ధన్ రెడ్డి, శ్రీధర్, వీవోఏలు తహర బేగం, స్వాతి, పద్మ, అధ్యక్షురాలు సంధ్య, కోశాధికారి అరుణ హాజరయ్యారు.



ఇప్పగూడెంలో మేడారం జాతర

నవతెలంగాణ-పాలకుర్తి రూరల్

జనగామ జిల్లాలోని ఇప్పగూడెంగ్రామ సమీపంలో చింతగట్టు వద్ద దాదాపు పది సంవత్సరాలుగా సమ్మక్క, సారలమ్మ జాతర మేడారం జాతర సమయంలో సాగుతుంది. గురువారం సమ్మక్క, సారలమ్మ తల్లులు గద్దెపై కొలువు దీరిన వేళ చుట్టూ పరిసర ప్రాంతాల నుండి వేలాదిగా భక్తులు తరలివచ్చి తమకోరిన కోరికలు నెరవేరాలని కొబ్బరి కాయలు, బెల్లం(బంగారం), కోళ్లు, మేకలను అమ్మవార్లకు బలి ఇచ్చి తమ మొక్కులు చెల్లించుకున్నారు.



టీచర్స్ క్లబ్ సేవలు అభినందనీయం

- రీజియన్ చైర్మన్ శారద

నవతెలంగాణ-తొర్రూరు

లయన్స్ క్లబ్ ఆఫ్ తొర్రూరు టీచర్స్ ఆధ్వర్యంలో తొర్రూరు నుంచి మేడారం వెళ్లే భక్తులకు, ఆర్టీసీ కండక్టర్లు, డ్రైవర్లకు శుక్రవారం ఉదయం అల్పాహారాన్ని అందించారు. ఇలాంటి సేవా కార్యక్రమాలు నిర్వహించే లయన్స్ క్లబ్ ఆఫ్ తొర్రూర్ టీచర్స్ క్లబ్ సేవలు అభినందనీయమని రీజియన్ చైర్మన్ శారద అన్నారు. క్లబ్ ఆధ్వర్యంలో అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని క్లబ్ అధ్యక్షులు వినోద్ రెడ్డి అన్నారు. రాబోయే కాలంలో మరిన్ని సేవలు విస్తృత పరుస్తామని ఆయన తెలిపారు.ఈకార్యక్రమంలో చార్టర్ ప్రెసిడెంట్ సూర ఉపేందర్‌రెడ్డి,క్లబ్ ప్రధాన కార్యదర్శి చింతల సురేష్, పూర్వ అధ్యక్షులు రాయిపల్లి యాకయ్య, క్లబ్ అడ్మినిస్ట్రేటర్ తోట రమేష్, భక్తులు, ఆర్టీసీ సిబ్బంది పాల్గొన్నారు.

కంటోన్మెంట్ ఎమ్మెల్యే లాస్య మృతి బాధాకరం : భాస్కర్



నవతెలంగాణ-నెల్లికుదురు

సికింద్రాబాద్‌కంటోన్మెంట్ దివంగత మాజీ ఎమ్మెల్యే సాయన్న కుమార్తె ప్రస్తుత కంటోన్మెంట్ ఎమ్మెల్యే లాస్య నందిత మృతి చెందడం బాధాకరమని జాతీయ మాల మహానాడు పొలిట్ బ్యూరో చైర్మన్ ఆశోద భాస్కర్, మండల అధ్యక్షుడు కారం ప్రశాంత్ అన్నారు. అంబేద్కర్ సెంటర్లో జాతీయ మాల మహానాడు ఆధ్వర్యంలో లాస్య నందిత చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా వారుమాట్లాడుతూ ప్రజలకు సేవచేసే ఆ వ్యక్తులు చనిపోవడం ఎంతో బాధాకరమని,వారి కుటుంబంలో ఒకరికి ఏకగ్రీవంగా ఎమ్మెల్యే టికెట్ ఇచ్చి గెలిపించేందుకు కృషి చేయాలన్నారు.

కాల్పులు జరిపిన వారిని కఠినంగా శిక్షించాలి





నవతెలంగాణ-డోర్నకల్/గార్ల

పంజాబ్ రాష్ట్రంలోని ఓటీండజిల్లాలోని బాలస్ గ్రామానికి చెందిన శుభకరం సింగ్ పై కాల్పులు జరిపిన హర్యానా, పంజాబ్ సరిహద్దుకు చెందిన పోలీసులను కఠినంగా శిక్షించాలని సీఐటీయూ, వ్యవసాయ కార్మిక సంఘాల మండల కార్యదర్శులు దాసరి మల్లేశం, ఉప్పెనపల్లి శ్రీనివాసరావులు డిమాండ్ చేశారు. ఢిల్లీలో రైతుల ఆందోళనకు మద్దతుగా శాంతియుతంగా ఆందోళన చేస్తున్న రైతులపై కాల్పులు జరిపి యువరైతు శుభకరంసింగ్ చావుకు కారకులైన పోలీసులను శిక్షించాలని డిమాండ్‌చేస్తూ అఖిల భారత కిషన్ సభ పిలుపులో భాగంగా సీఐటీయూ, వ్యవసాయ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో డోర్నకల్ పట్టణంలో శుక్రవారం నిరసన ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఢిల్లీలో రైతులపై పోలీసులు జరిపిన దాడులకు నిరసనగా రైతులకు మద్దతుగా శాంతియుతంగా నిరసన తెలుపుతున్న వారిపై కాల్పులకు తెగబడిన హర్యానా, పంజాబ్ పోలీసులను వెంటనే హత్య నేరం కింద అరెస్టు చేసి, ఈ కాల్పుల సంఘటన పై సుప్రీంకోర్టు సిట్టింగ్ జడ్జి చేత సమగ్ర విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం స్వామినాథన్ కమిషన్ సిఫార్సులు అమలు చేయాలని, ఢిల్లీ కేంద్రంగా రైతాంగ పోరాటంలో మరణించిన 750 రైతు కుటుంబాలకు నష్ట పరిహారం చెల్లించాలనే డిమాండ్‌ల పరిష్కారం కోసం ప్రజాస్వామ్య పద్ధతిలో శాంతియుతంగా ఆందోళన చేసిన రైతులపై అత్యంత దారుణంగా కాల్పులు చేయడం వెనుక ప్రధాని నరేంద్ర మోడీ హస్తం ఉందని ఆరోపించారు. కార్పోరేట్‌లకు అనుకూలంగా మతతత్వ విధానాలను అవలంభిస్తున్న ప్రధాని మోడీ నియంత పోకడలకు చరమగీతం పాడేందుకు దేశ ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు. ఈ కార్యక్రమంలో అయా సంఘాల నాయకులు పావని వెంకన్న, జెన్నె, రమేష్, ఎండి.నవాబ్, జాల లింగ స్వామి, జేవియర్, ఎస్.పద్మ పాల్గొన్నారు.

నెల్లికుదురు : పంజాబ్, హర్యానా బార్డర్లో బటిండా జిల్లా ఖనౌరి వద్ద శాంతియుతంగా నిరసన తెలియజేస్తున్న రైతాంగంపై బిజెపి నాయకత్వంలో కేంద్రం, హర్యానా రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశాల మేరకు పోలీసులు రైతులపై రబ్బర్ బుల్లెట్లు, టియర్ గ్యాస్ గోళాలతో విచ్చలవిడిగా రైతులపై కాల్పులు చేయడం సరైనది కాదన దీనిని ప్రతి ఒక్కరు ఖండించాలని అఖిల భారత రైతు కూలీ సంఘం జిల్లా కోశాధికారి ఆలకుంట్ల సాయిలు, పీడీఎస్‌యూ జిల్లా అధ్యక్షుడు తొట్టి హరీష్ అన్నారు. మండల కేంద్రంలో కిసాన్ మోర్చా ఎస్‌కేయం జాతీయ కార్యవర్గం ఇచ్చిన పిలుపుమేరకు దేశవ్యాప్తంగా నిరసన తెలుపుతూ శుక్రవారం సమావేశాన్ని నిర్వహించారు.ఈసందర్భంగా వారు మాట్లాడుతూ బిజెపి ప్రభుత్వం అన్యాయంగా జరిపిన కాల్పులతో అనేకమంది రైతులు గాయపడ్డారన్నారు.అందులో శుభకరన్ సింగ్య అనే యువరైతు మరణించాడని తెలిపారు. మోడీ ప్రభుత్వం రైతుల పై కాల్పులు జరిపడం ద్వారా తన క్రూర స్వభావాన్ని బయటపెట్టుకుందన్నారు. రెండు సంవత్సరాల క్రితమే రైతుల డిమాండ్లను పరిష్కరిస్తానని వ్రాత పూర్వకంగా హామీ ఇచ్చి ఇప్పటి వరకు అమలు పరచకుండా కాలయాపన చేయడం సరైనది కాదన్నారు. మళ్లీ తిరిగి చర్చల పేరుతో మభ్యపెడుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలని కోరారు. లేదంటే రైతన్నలను ఏకం చేసి ఆందోళన కార్యక్రమాలు చేపడతామన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐకేఎంఎస్ నాయకులు ఇరుగు నాగన్న, ఆశోద యాకూబ్, రామచంద్రు, రామయ్య, వెంకట్ రెడ్డి, అక్బర్ తదితరులు పాల్గొన్నారు.

వరికి తెగుళ్ల బెడద..!

- కాండం తొలుచు పురుగు, ఎర్ర తెగులుతో ఎదగని పైరు
- ఆందోళనలో అన్నదాతలు
- మండలంలో 16 వేల ఎకరాల్లో యాసంగి వరి సాగు



నవతెలంగాణ-తొర్రూరు

చెరువులు, కుంటల్లో నీరు పుష్కలంగా ఉండడంతో పాటుగా బోరుబావుల్లోనూ నీరు ఉండడంతో ఎంతో ఆశతో వరి పంటలు సాగు చేసుకున్న రైతులను ఆదిలోనే తెగుళ్ల ఆందోళన కలిగిస్తున్నాయి. ఈ సంవత్సరం వర్షాలు సక్రమంగా కురవకపోవడంతో ఎస్ఆర్ఎస్‌పి సాగునీటిని నిలిపివేశారు. చెరువులో ఉన్న కొద్దిపాటి నీటితో రైతులు ఎంతో ఆశతో ఆరుతడి పంటల జోలికి పోకుండా వరి సాగు చేశారు. వరి పంట నాటి నెల రోజులు కావస్తున్న ఎదగకపోవడంతో పాటుగా చనిపోవడంతో రైతులు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు. ఏం చేయాలో పాలు పోక ఫర్టిలైజర్ దుకాణాలు, వ్యవసాయ అధికారుల చుట్టూ తిరుగుతున్నారు.

18,500 ఎకరాల్లో గతేడాది సాగు

మండలంలో ఈ సంవత్సరం యాసంగిలో 16 ఎకరాల్లో వరి పంటలు సాగు చేసినట్లు వ్యవసాయ అధికారులు తెలిపారు. గతేడాది యాసంగిలో 18,500 ఎకరాలు సాగు చేయగా ఈ ఏడాది తీవ్ర వర్షాభావ పరిస్థితులు, సాగు నీటి ఇబ్బందులు ఏర్పడిన దృష్ట్యా సాగు విస్తీర్ణం తగ్గింది. రైతులు వరి సాగుకే ఎక్కువ మొగ్గుచూపుతున్నారు.

కాండం తొలుచు పురుగుతో...

వారికి యాసంగిలో ఎక్కువగా తెగుళ్ల సోకి రైతులను ఆందోళనకు గురి చేస్తున్నాయి. ముఖ్యంగా కాండంతో పంట పూర్తిగా చనిపోతుంది. కొన్ని గ్రామాల్లో ఎర్ర తెగులు సోకి పంట ఎరుపు పసుపు రంగులోకి మారడంతో పాటు ఎదుగుదల తగ్గింది. నెల రోజులు కావస్తున్న పంట ఎదుగుదల లేకపోవడంతో దిగుబడి గణనీయంగా తగ్గుతుందని రైతులు వాపోతున్నారు. అదే జరిగితే పెట్టుబడి కూడా కోల్పోయే ప్రమాదం ఉందంటున్నారు.

నివారణ చర్యలు...

కాండం తొలుచు పురుగు వలన పంట చనిపోవడానికి అవకాశం ఉంది. ఎర్ర తెగులు నివారణకు పంటను తరచుగా ఆరబెడుతూ ఉండాలి. సూక్ష్మ పోషకాల మిశ్రమం 500 గ్రాములు, 19-19-19 గ్రాములు చిలామిన్ జింక్ 200 గ్రాముల మందులను 200 లీటర్ల నీటితో కలిపి పది రోజుల వ్యవధిలో రెండు దఫాలుగా పిచికారి చేయాలి. కాండం తొలిచూపు నివారణకు ఫోర్ జి గులకలు ఎకరాకు ఐదు కిలోలు లేదా కార్టస్ హైడ్రోక్లోరైడ్ మందు ఎకరానికి 400 గ్రాములు మందును పంటపై పిచికారి చేయాలి.

చీడపీడలు పోవడం లేదు : నాగరాజు, రైతు, జలాల్పురం



ఈ సంవత్సరం యాసంగిలో నాలుగు ఎకరాల 20 గుంటల భూమిలో వరి సాగు చేశాను. వరి పైరు ఎదగడం లేదు. కాండం తొలుచు పురుగు అధికంగా ఉంది. వరికి ఎన్ని మందులు వాడినా ఆశించిన చీడపీడలు పోవడం లేదు. వరి నాటిన నెల 20 రోజుల వ్యవధిలో ఐదు వేల రూపాయల వ్యయంతో మందులు పిచికారి చేశాము. ఆశించిన మేర ప్రభావం లేదు.

వాతావరణ ప్రభావంతో తెగులు : కుమార్ యాదవ్, మండల వ్యవసాయ అధికారి, తొర్రూరు



ప్రస్తుతం వాతావరణంలో వస్తున్న మార్పుల ప్రభావంతో వరి పంటకు తెగులు సోకుతున్నాయి. ఈ తెగుళ్ల వలన పంటలో ఎదుగుదల క్షీణిస్తుంది. పంట ఎరుపు, పసుపు రంగులోకి మారుతుంది. తగిన జాగ్రత్తలు తీసుకుంటే పంట తిరిగి కోలుకొని అధిక దిగుబడి పొందవచ్చు. పూర్తి సమాచారానికి మండల వ్యవసాయ కార్యాలయం లేదా ఏఈఓల ను కలిస్తే నేరుగా పంటను పరిశీలించి మందులు రాసి ఇస్తారు.

మిషన్ భగీరథ లీకేజీకి మరమ్మతులు

నవతెలంగాణ-మరిపెడ

మహబూబాద్ జిల్లా మరిపెడ మున్సిపాలిటీ పట్టణ కేంద్రంలోని ఎట్టకేలకు మిషన్ భగీరథ పైపులైన్ లీకేజీకి మరమ్మతులు చేపట్టారు. మహబూబాబాద్ క్రాస్ రోడ్డు వద్ద రెండు జాతీయ ప్రధాన రహదారుల కలయిక వద్ద **వృథాగా పోతున్న తాగునీరు-పట్టించుకోని అధికారులు** అనేశీర్షికతో గురువారం **'నవతెలంగాణ'**లో వచ్చిన వార్త కథనంపై అధికారులు శుక్రవారం స్పందించి చర్యలు చేపట్టారు. మిషన్ భగీరథ అధికారుల ఆదేశాల మేరకు పైపులైను రిపేర్ చేపట్టారు. కాగా 20 రోజులుగా బురదమయంతో ఉన్న రోడ్లన్నీ ఒక్కసారిగా అగిపోవడం సమస్య పరిష్కారంకోసం కృషి చేసిన 'నవతెలంగాణ' పత్రిక, మిషన్ భగీరథ సిబ్బందిని పట్టణవాసులు అభినందించారు.

'నవతెలంగాణ' వార్తకు స్పందించిన అధికారులు



రమేష్ ఆశయ సాధన కొరకు ప్రతీ ఒక్కరు పాటుపడాలి

నవతెలంగాణ-గార్ల

మద్దివంచ ప్రాంతంలో సీపీఐ పార్టీ ఎదుగుదలకు ఎనలేని కృషి చేసిన మండల నాయకులు ముంగి రమేష్ ఆశయసాధన కొరకు ప్రతీ ఒక్కరూ పాటు పడాలని సీపీఐ రాష్ట్ర సమితి నాయకులు కట్టె బోయిన శ్రీనివాస్ అన్నారు. మండలంలోని మద్దివంచ గ్రామంలో పార్టీ మాజీ శాఖ కార్యదర్శి ముంగి రమేష్ 8వ వర్ధంతి వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రమేష్ స్మారక స్థూపం వద్ద పూల మాలలతో ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం జరిగిన వర్ధంతి సభలో ఆయన మాట్లాడుతూ రమేష్ మద్దివంచ ప్రాంతంలో రైతులు, వ్యవసాయ కూలీల సమస్యలపై నిరంతరం పోరాటం చేస్తూ పార్టీ ఇచ్చిన పిలుపులో చురుకైన పాత్ర పోషించారని చెప్పారు. రమేష్ ఆశయసాధన కొరకు కృషి చేయడమే రమేష్‌కు మనం ఇచ్చే నిజమైన నివాళులన్నారు.ఈ కార్యక్రమంలో నాయకులు రాగం రమేష్, జనార్ధన్, బిక్షమయ్య, వెంకన్న,వీరన్న, భీముడు, పిచ్చయ్య బిక్షం, సత్యం, రాము, సక్రు పాల్గొన్నారు.



రోడ్డుకు ఇరువైపులా ముళ్ళ పొదలు

- ప్రమాదాలకు గురివుతున్న వాహనదారులు

నవతెలంగాణ-చిన్నగూడూరు

రోడ్డు మూలమలుపులు, పైగా ఇరువైపులా ముళ్లపొదలతో పెరగడంతో తరచుగా ప్రమాదాలకు గురవుతూ ఆస్పత్రిపాలవుతున్నామని వాహనదారులు ఆందోళన చెందుతున్నారు. మండల కేంద్రం నుండి పగిడిపల్లి, గుండంరాజుపల్లి గ్రామాల మీదుగా నెల్లికుదురు, తొర్రూర్ ఇతర గ్రామాలకు ప్రయాణమార్గం తగ్గుందని వాహనదారులు ఈ రహదరి గుండా వెళుతుంటారు. మూలమలుపు వద్ద రోడ్డుకు ఇరువైపులా ముళ్ళపొదలు పెరగడంతో ఎదురెదురుగా వస్తున్న వాహనాలు కనిపించకపోవడంతో చాలామంది వాహనదారులు ప్రమాదాలకు గురయ్యారు. ఇప్పటికైనా ప్రాణనష్టం ప్రమాదాలు జరగకముందే ఆర్ అండ్ బీ అధికారులు రోడ్డుకు ఇరువైపుల ముళ్లపొదలను తొలగించాలని వాహనదారులు కోరుతున్నారు.





ఎస్టీ సెల్ మండలాధ్యక్షులుగా శ్రీను నాయక్

నవతెలంగాణ-నెల్లికుదురు

మండలంలోని నల్లగుట్ట తండా గ్రామపంచాయతీకి చెందిన గుగులోతు శ్రీను నాయక్‌ను కాంగ్రెస్ ఎస్టీ సెల్ మండలాధ్యక్షునిగా నియమించినట్లు ఆపార్టీ ఎస్టీసెల్ జిల్లా అధ్యక్షుడు రవి నాయక్ తెలిపారు. శుక్రవారం ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు జన్నారెడ్డి భరత్ చందర్ రెడ్డి ఆదేశాల మేరకు మహబూబాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళి నాయక్ నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గతంలో కాంగ్రెస్ అభివృద్ధి కార్యక్రమంలో చురుకైన వ్యక్తిగా కొనసాగినందున అతని గుర్తించి పదవిని కట్టబెడుతున్నామని తెలిపారు. నూతన అధ్యక్షుడు శ్రీను నాయక్ మాట్లాడుతూ పార్టీ ప్రవేశపెట్టిన ప్రతీ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేసేందుకు కృషి చేస్తానన్నారు. రాబోయే ఎన్నికల్లో అందరినీ కలుపుకొని ముందు పోయి పార్టీ అభివృద్ధికి సేవ చేస్తానని తెలిపారు. తన నియమకానికి సహకరించిన వారికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిసిసి అధ్యక్షులు జిన్నా రెడ్డి భరత్ చంద్ర రెడ్డి, ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళి నాయక్, ఆదివాసి జాతీయ వైస్ ప్రెసిడెంట్ తేజావత్ బెల్లయ్య నాయక్, వైస్ పీపీజెల్ల వెంకటేష్, డీసీసి ఉపాధ్యక్షులు గుగులోత్ బాలాజీ నాయక్,జిల్లా ప్రధాన కార్యదర్శి కాసం లక్ష్మారెడ్డి, సీనియర్ నాయకులు నాయిని సత్యపాల్ రెడ్డి, పిఎసిఎస్ డైరెక్టర్ రావుల సతీష్, గుగులోతు సురేష్, రాజు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

నవతెలంగాణ-గార్ల

స్థానిక విద్యుత్ ఉపకేంద్రంలో మరమ్మత్తుల కారణంగా నేడు (శనివారం) ఉదయం తొమ్మిది గంటల నుండి మధ్యాహ్నం ఒంటి గంట వరకు గార్ల సబ్ స్టేషన్ పరిధిలోని అన్ని గ్రామాలకు విద్యుత్ సరఫరా నిలిపి వేయబడుతుందని విద్యుత్ ఎఈ మహేందర్ బాబు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.విద్యుత్ సరఫరాలో ఏర్పడిన అంతరాయం కారణంగా వినియోగదారులు, రైతులు సహకరించాలని కోరారు.

తండాల అభివృద్ధికి కాంగ్రెస్ కృషి

- మండలాధ్యక్షులు పెండ్లి రఘువీరారెడ్డి

నవతెలంగాణ-మరిపెడ



పార్టీలకతీతంగా తండాలను అభివృద్ధి చేయడానికి కాంగ్రెస్ కృషి చేస్తుందని మండలాధ్యక్షులు పెండ్లి రఘువీరారెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని లక్ష్మా తండాలో సీసీ రోడ్డు పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్ పాలనలో లక్ష్మా తండాను అభివృద్ధి కాకుండా అడ్డుకున్నారని పేర్కొన్నారు. కాంగ్రెస్ అధికారంలో రాగానే అంతర్గత రోడ్ల అభివృద్ధికి పది లక్షల రూపాయలను కేటాయించిన డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ జాటోత్ రామచంద్రనాయక్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి గుగులోతు రవి నాయక్, గ్రామాధ్యక్షులు బానోతు అనిల్, సీనియర్ నాయకులు బానోతు కరుణ, నాయకులు మల్సూర్, పాప, వీరన్న రంజిత్, పాపులాల్, వెంకన్న, బావ్ సింగ్, కిషన్ రెడ్డి, నాగేష్, జగన్ పాల్గొన్నారు.

ఇసుక రవాణ చేస్తే కఠిన చర్యలు : సీఐ

నవతెలంగాణ-నెల్లికుదురు

ఆకేరువాగు పరిసర ప్రాంతాల్లో అనుమతులు లేకుండా అక్రమ ఇసుక రవాణ చేస్తే ఎంతటి వారినైనా సహించేది లేదని తొర్రూర్ సీఐ సంజీవ్ తెలిపారు. మండల కేంద్రంలోని స్థానిక పోలీస్‌స్టేషన్లో ఆయన మాట్లాడారు. తొర్రూరు సర్కిల్ పరిధిలో ఉన్నటువంటి గ్రామాల్లో అక్రమంగా అనుమతులు లేకుండా ఇసుక రవాణ చేసినట్లయితే వారిపై చట్టమైన చర్యలు తీసుకుంటామన్నారు. సంబంధిత శాఖల వారితో సమావేశాన్ని ఏర్పాటు చేసి ఇసుక అక్రమ రవాణ లేకుండా చర్యలు తీసుకుంటామన్నారు.

నిజాయితీ చాటుకున్న ఆటో డ్రైవర్

నవతెలంగాణ-గార్ల




దొరికిన సెల్ ఫోన్ పోలీసులకు అందజేసి నిజాయితీ చాటుకున్నాడు మండల కేంద్రానికి చెందిన ఓ ఆటో డ్రైవర్. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మండల కేంద్రానికి చెందిన నేరడ అచ్యుత్ కుమార్ అనే ఆటోడ్రైవర్ మంగళవారం రాత్రి సమయంలోగార్ల నుండి మానుకోటకు కిరాయి నిమిత్తం వెళ్ళి వస్తున్న క్రమంలో బయ్యారం సమీపంలో ఉన్న పాకాల ఏటి బ్రిడ్జి సమీపంలో సుమారు 60 వేల రూపాయలు విలువ చేసే ఐ ఫోన్‌దొరకగా బుధవారం స్థానిక పోలీసులకు అప్పగించినట్లు ఎస్సై జీనత్ కుమార్ తెలిపారు. ఎంతో విలువైన సెల్ ఫోన్ తనకు దొరికిన వెంటనే పోలీసులకు అప్పజెప్పి నిజాయితీ చాటుకున్న ఆటో డ్రైవర్ అచ్యుత్ కుమార్‌ను ఎస్సై జీనత్ కుమార్ అభినందించారు.విచారణ జరిపి అసలు యజమానికి సెల్ ఫోన్‌ను అందజేస్తామని ఎస్సై తెలిపారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక

ములుగు

21 నుండి 24 వరకు
మేడారం మహాజాతర

శనివారం | ఫిబ్రవరి 24, 2024 | www.navatelangana.com




జంపన్న వాగు వద్ద

మేడారం జాతర దృశ్యమాలిక





